సంపుటం 13 సంచిక 108

రిజిస్టరు నెం. H 45 స్థాపితము 1926

గోలకొండపత్రిక

18—4—1960 హైద్రాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

గుజరాత్ రాష్ట్రి ప్రభుత్వోద్యోగుల తరలింపు

అహ్మదాబాద్, ఏప్రిల్ 17

కొత్తగా ఏర్పడనున్న గుజరాత్ రాష్ట్రి ప్రభుత్వ ఉద్యోగులను, వారి కుటుంబాలను తీసుకొని తొలి ప్రత్యేక రైలు బొంబాయి నుండి ఇక్కడికి వచ్చినది. దీనిలో 140 మంది ఉద్యోగులు, రాబాపు 500 మంది వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

మే 1 నుండి ఏర్పడే గుజరాత్ రాష్ట్రి నాత్కాలిక రాజధానికి మరో మూడు స్పెషల్ ట్రయిన్లలో 25 వందలమంది ప్రభుత్వోద్యోగులు చేరవేయబడగలరు. వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 10 వేలకు ఉండగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో సమాజాభివృద్ధి

హైద్రాబాద్, ఏప్రిల్ 17

సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకన్నా ముందంజ వేస్తున్నది. మన రాష్ట్రంలో 447 బ్లాకులు ఉన్నాయి. మద్రాసులో 353 మైసూర్‌లో 268 ఒరిస్సాలో 307 ప్రస్తుత బొంబాయి రాష్ట్రంలో 649 కలవు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ బ్లాక్ ప్రాంతములందు 5709 మణుగుల మేలిరకం విత్తనాలు పంచబడినవి. ప్రస్తుత బొంబాయి రాష్ట్రంలో 1903 మణుగుల విత్తనపు ధాన్యం మాత్రమే పంచబడినది. ఆంధ్రప్రదేశ్ ఇటులనే మిగతా అంశాలలోగూడ ప్రగతిని సాధిస్తున్నది.

10125

నెహ్రూ - చౌఎన్‌లై సంప్రదింపులకై సన్నాహాలు

సహకార పద్ధతిపై పరిశ్రమల నిర్మాణం

పరోక్షంగా ధరల తగ్గుదలకు దోహద పడుతుందని శ్రీ నీలం సంజీవరెడ్డి అభిభాషణ

మధురై, ఏప్రిల్ 17

"పరిశ్రమలను నిర్మించడంలో సహకార పద్ధతిని అనుసరించినందు వల్ల పమ్మెలను నిరోధించవచ్చు, వృథా కాలయాపనతగ్గి అధికోత్పత్తిని సాధించవచ్చు. వీటివల్ల పరోక్షంగా అధిక ధరల తెడదతగ్గుతుంది. "అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గతరాత్రి ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సహకార వ్యవసాయం, పరిశ్రమలు, భూసంస్కరణలను గురించిన కాంగ్రెసు ప్రభుత్వ శాసనాలు గానీ సంఘటీకరణలుగాని గత యాభయి సంవత్సరాలుగా భారతీయార్థిక పరిస్థితుల్ని పరిశీలిస్తున్న వారి విద్యార్థి కుని అభిప్రాయాన్ని స్థిరపరిచేవే నని ప్రాచీనంగా గ్రామ వ్యవస్థల్లోగల సహకార స్ఫూర్తిని వెల్లడించేవేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మే 1న బొంబాయి రాష్ట్రి విభజన జరిగి అవతరించగల నూతన మహారాష్ట్రి గుజరాత్ రాష్ట్రాలను గురించి మాట్లాడుతూ రెండురాష్ట్రాల మధ్య సౌహార్ద సంబంధాలు ఆలవడగలవని ఆశించి శ్రీసంజీవరెడ్డి ఆంధ్రమద్రాసు రాష్ట్రాల మధ్యగల సౌహార్ద స్థితి యీవద్దేశానికి మార్గదర్శకం కావాలన్నారు,

పటాన్కర్ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించినందున ఆంధ్రి మద్రాసు రాష్ట్రాల మధ్య సంబంధాలెంతో మెరుగై సౌహార్ద వాతావరణం ఏర్పడి గత పంద సంవత్సరాల కిసంకన్నా యిప్పటి స్నేహభావం మిక్కుటంగా ఉన్నదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు. ఒకగ్రామం అరగ్రామం లేదా ఒక పట్టణం తమ రాష్ట్రి హద్దులలో చేర్చబడలేదని ప్రజలు పోరాడుకోకుండా తమ అభిప్రాయాలను సర్దుబాటుచేసుకొని ఐకమత్యంతో అజ్ఞానం, అనారోగ్యం, దారిద్ర్యాలను పోగొట్టడానికి కృషిచేయాలని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

భాషా రాష్ట్రాల పరిపాలనా సౌలభ్యంతోసం ఏర్పాటయిన విషయం మరువరాదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి, ఆయనతోవచ్చిన తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. వి. అలగేశన్‌కు మధురై జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెరుమాళ్ స్వాగత వచనాలు సమర్పించారు.

ఇద్దరు సెంట్రలు రైల్వే ఉద్యోగులకు బహుమతులు

ఐదోరైల్వేవారోత్సవ సందర్భంగా 12 మందికి పతకాలు, నగదు పత్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

నిన్న ఐదవ రైల్వేవారోత్సవాల తుది దిన సమావేశంలో దేశంనలుమూలలనుండి ఎన్నుకోబడి రావింపబడిన రైల్వేఉద్యోగులకు వారిసేవా నిరతినిప్రశంసిస్తూ బహుమతులనుఅందజేసి కేంద్రిరైల్వేలమంత్రి శ్రీజగజీవనరాం రైల్వేఉద్యోగుల్లోని సహకార సహయోగస్ఫూర్తి గణనీయము అద్భుతమూఅని పొగిడారు.

నిన్న ఆయన 12 మంది రైల్వే ఉద్యోగులకు రజతపతకాలు ఒక్కకటి రు.500 లు విలువచేసే నగదు పత్రాలు బహూకరించారు.

బహుమతులు పొందినవారు వీరు: 1950లో మొట్టమొదటి రైలింజనును అన్ని భాగాలూ కూర్చి తయారుచేసిన చిత్తరంజన్ టెక్నికల్ స్కూలు ఫిఫ్త్ వర్క్‌షాప్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీ జి. బి. మిశ్రా; చేతితో నడుపబడిలైన హైడ్రాలిక్ ప్రెస్, తుక్కుపంపునుండి కంప్రెస్ ఏర్ వాడర్ పంపే తయారుచేసిన మెషినరీ లోకోఫోర్మన్ శ్రీ ఎస్. ఆర్. సేన్; సెంట్రల్ రైల్వేగార్డు ఇ. జి. థాంప్సన్; ఆగ్నేయ రైల్వేరక్షకదళ సభ్యుడు శ్రీరతన్ బహదూర్; ఢిల్లి మెయిన్ స్టేషన్ రీమోడలింగ్ ప్రగతి సాధించిన ఢిల్లీ స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ ఎం.పి.జెయిని; పశ్చిమ రైల్వేలో సంక్షేమపు ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఇండియన్ టెస్టు క్రికెటర్ కంట్రాక్టర్: వరుగుపంచెవు నిపుణుడు శ్రీ గుల్జారాసింగ్, సెంట్రల్ రైల్వే ఆర్మేచర్ వైండింగ్ షాప్ ఫోర్మన్ శ్రీ ఎం,ఎన్.దేశాయి; పశ్చిమరైల్వే వర్క్స్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. పాచ్. రాజ్; పశ్చిమరైల్వే డ్రయివర్ శ్రీజగలరత్న, పైర్మన్ శ్రీజీవసోమ; దక్షిణరైల్వే ఫిట్టర్ నిపుణుడు శ్రీవి. రామలింగం (రిటైర్డు).

చౌ రాకకు నిరసనగా నల్లజండాల ప్రదర్శనం

ఢిల్లీకి వెళ్ళదలిచిన టిబెట్ శరణార్థుల జట్టుకు నిర్బంధం

సిలిగురి, ఏప్రిల్ 17

ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని గురించి ఢిల్లీలో జరుగనున్న నెహ్రూ-చౌ చర్చల పట్ల నిరసన తెలుపడానికి ఢిల్లీకి బయలుదేరిన వంద మంది టిబెట్ శరణార్థులను రైలు ఎక్కకుండా ఇక్కడ నిరోధించారు. ఈ శరణార్థులు కలింపాంగ్‌నుండి వచ్చారు వీరిలో 27 గురు మహిళలు కూడా ఉన్నారు.

ఈ టిబెట్ శరణార్థులు పోలీసులతో వాదిస్తూ రైలు పట్టాలపై ప్రాణాచారం పడుతూ 45 నిముషాల పాటు అవరోధించారు. మెయిలును నడుపనీయలేదు చివరకు వీరిని స్టేషన్ బయటకు తీసుకు పోయి చుట్టూ గట్టి కాపలా ఉంచారు. వీరిని ఏప్రిల్ 25 వరకు ఢిల్లీకి పోనివ్వడట.

నెహ్రూతో చర్చలు ముగించుకొని చైనాప్రధాని చౌఎన్‌లై 26 న భూటాన్‌కు వెళ్తాడు.

ఈ టిబెట్ శరణార్థులు ఢిల్లీలో చౌఎన్‌లై రాక పందర్భంగా నల్లజండాల ప్రదర్శనం జరుపదలిచారు.

స్వచ్ఛంద గ్రామాభ్యుదయ సంస్థల సంఘం అధ్యక్షుడుగా శ్రీ జయప్రకాశ్ ఎన్నికయ్యారు.

లాటరీ ద్వారా గ్రామ పంచాయత్ ఎన్నికలు

శ్రీ జయప్రకాశ్ సూచన

పాట్నా, ఏప్రిల్ 17

గ్రామ పంచాయతులకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఎన్నికల పద్ధతివల్ల గ్రామకక్షలు పెచ్చురేగి వాతావరణం కలుషితమై అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమౌతుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్వచ్ఛంద సంస్థల పాత్రను గురించిన మూడుదినాల గోష్ఠిశాయన అధ్యక్షత వహిస్తూ గ్రామపంచాయత్ ఎన్నికలకు రాజకీయ పక్షాలు తమ అభ్యర్థుల్ని నిలుపకుండా ఒక సంప్రదాయ ఒడంబడిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతికి అందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మంచిదంటూ శ్రీ జయప్రకాశ్ అది సాధ్యంకాకపోతే గ్రామస్తులు తమకు పూర్తి విశ్వాసమున్న ఇద్దరు ముగ్గుర్ని ఎన్నుకొని మిగిలిన వారిని నామినేట్ చేసేహక్కు వారికివ్వాలనీ అదీ వీలు కాకపోతే లాటరీ ద్వారా ఎన్నికలు జరగాలనీ పద్ధతులు సూచించారు.

చైనా ప్రధానిని తీసుకొని రావడానికి రంగూన్‌కు ప్రత్యేక విమానం

జరుగబోవు సంప్రదింపులగూర్చి రాజకీయ వర్గాల ఊహాగానం

కొత్త ఢిల్లీ, ఏప్రిల్ 17

ఈనెల 20 వ తేదిన ఢిల్లీలో ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై ప్రారంభంకాగల ఆరురోజుల సంప్రదింపుల్లో పాల్గొనడానికి వస్తున్న చైనాప్రధాని చౌఎన్‌లై ఆతని పరివారాన్ని రంగూన్‌నుండి తీసుకొని వచ్చుటకు ప్రత్యేక విమానం ఒకటి పంపబడినది.

ఈసంప్రదింపుల ఫలితాలగూర్చి ఎవరూ ఎక్కువ ఆశాజనకంగా ఊహింపలేకున్నా చైనీస్ వాదనలకు ప్రతిగా తగు పత్రాలను సమాచారాన్ని భారత అధికారులు సేకరించడములో నిమగ్నులై ఉన్నారు.

ఈసంప్రదింపుల్లో పాల్గొనే భారత ప్రతినిధివర్గం నిర్ణయమైనది. విదేశాంగ కార్యదర్శి ఎస్. దత్ పెకింగ్‌లోని భారతరాయబారి జి. పార్థసారథిఉత్తర డివిజన్ (చైనా సరిహద్దు) డైరెక్టర్ జె.ఎస్. మెహతా చారిత్రక పత్రాల డివిజన్ డైరెక్టర్ ఎస్. గోపాల్ దీనిలో ఉండగలరు. బహుశః కేంద్ర మంత్రిమండలి సీనియర్ సభ్యులు దీనిలో చేర్చబడవచ్చుగూడాను.

రానున్న చైనీస్ ప్రతినిధివర్గంలో చైనీస్ విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యి, విదేశవ్యవహారాల ఉపమంత్రి చాంగ్‌హాన్‌పు, ఉండగలరు. ఏప్రిల్ 20 న జరిగే తొలిసమావేశంలో సంప్రదింపుల క్రమం నిర్ణయింపబడుతుంది. ఉభయదేశాల ప్రధానులు దుబాసీల సహాయంతో స్వయంగా సంప్రదించుకొనేపుణుల సహాయంతో సంప్రదింపులజరిపేది తొలినాటి సమావేశంలో తేలగలదు.

భారతదేశ అభిప్రాయాన్ని అనుసరించి ఈ వివాదంలో రెండు దేశాల మధ్య సమన్వయానికి అవకాశం కల్పించడంలేదు. రెండూ తమ తమ వాదనలు పునరుద్ఘాటించినవి. 2500 మైళ్ళ ఉత్తర సరిహద్దు నిర్ణయింపబడినదని ఒకటి వాదిస్తుంటే ఈ సరిహద్దుఎల్లన నిర్ణయింపబడలేదని రెండవ పక్షం అంటున్నది. ఈ మధ్య చైనా పంపిన సమాధానంలో ఈ సరిహద్దు నిర్ణయం జరుగలేదని దీని పై సంప్రదింపులు జరుగాలనే వాదనే పునర్ ఉద్ఘాటింపబడినది. నేపాలో మక్ మోహన్ లేఖను అంగీకరిస్తూ జరిగిన సిమ్లా సదస్సును 1842 లో జరిగిన చారిత్రాత్మకమైన ఒప్పందాన్ని లఢక్ సరిహద్దుకు సంబంధించి అంతకు పూర్వం జరిగిన ఒప్పందాన్ని తృణీకరిస్తూ ఈ సరిహద్దు పూర్తిగా తిరిగి నిర్ణయింపబడాలని చైనా కోరుతున్నది.

భారత దృక్పథాన్ని ఆమోదించడానికి చైనా ప్రధాని ముందుకువస్తే తప్ప ఈ సంప్రదింపులు ప్రయోజనకరం కాగలవని ఎవరూ ఆశించడంలేదు.

ఢిల్లికి వచ్చిన తర్వాత చైనా ప్రధాని చౌఎన్‌లై, మార్షల్ చెన్‌యి, చాంగ్ హాన్‌పు,మరికొందరు చైనీస్ సీనియర్ అధికారులకు రాష్ట్రపతి భవనంలోను మిగతా వారికి హైద్రాబాద్ హౌస్‌లో మకాం ఏర్పరచలడుతుంది. రాష్ట్రపతి భవనంలోని డ్రాయింగ్ హాలులోనే సంప్రదింపులు జరుగుతవి.

పెకింగ్‌లోని భారత రాయబారి జి. పార్థసారథి రాష్ట్రపతిని,ప్రధానిని, హోం మంత్రిని విదేశాంగవ్యవహారాల మంత్రాంగపు ఇతర అధికారులను కలసి జరుగబోవు సంప్రదింపులగూర్చి చర్చించారు.

మంగళవారం సాయంత్రం 5 గంటలకు చైనీస్ ప్రధాని పాలం విమానాశ్రయంలో దిగగలడు. ఆతనికి ప్రధాని నెహ్రూ మంత్రిమండలి సభ్యులు ఉన్నతాధికారులు ఢిల్లీ మేయర్ స్వాగతమిస్తారు. సాంప్రదాయక పూర్వకమయిన లాంఛనాల తర్వాత విమానాశ్రయం నుండిరాష్ట్రపతి భవనానికి చైనాప్రధాని దేరుకొంటాడు. బుధవారం చౌఎన్‌లై రాజఘాటుకు వెళ్ళి గాంధి సమాధిపై పుష్పగుచ్చాన్ని వుంచివస్తారు. ఆనాడే రాష్ట్రపతిని కలుస్తారు. ఆనాడుమధ్యాహ్నంనుండి ఉభయ ప్రధానుల సంప్రదింపులు ప్రారంభమవుతాయి. ఆరోజు రాత్రే నెహ్రూ చైనా ప్రధానిగౌరవార్థంవిందుఇస్తాడు. గురువారంనాడు ఖాంతప్రధానితో సంప్రదించడమేకాక చౌఉపరాష్ట్రపతిని కలుస్తారు. రాష్ట్రపతితో విందుగుడుస్తారు. చైనీస్ రాయబారి ఏర్పాటుచేసే రిసెప్షన్‌కు హాజరవుతారు. 26వతేదీవరకు సంప్రదింపులు కొనసాగుతాయి. 26వ తేదీన చౌఎన్‌లై బృందం ఖాట్మండుకు బయలుదేరుతుంది.

ఇద్దరు సికింద్రాబాదు వ్యాపారస్తులఅరెస్టు

ఢిల్లీపోలీసుల కోరికపై

సికిందరాబాద్, ఏప్రిల్ 17

సికిందరాబాద్‌లోని ఇద్దరు వ్యాపారస్తులు శ్రీమానిక్ షా (ఆటోడీలర్), శ్రీనరసింహారావు (బట్టలవర్తకుడు) లను మహంకాళివీధి పోలీసులు దొంగతనం,ఫోర్జరీ,దొంగిలించబడిన వస్తువుల వ్యాపారం నేరాలపై శుక్రవారము నాడు అరెస్టుచేశారు. ఒక ఫియటు కార్ దొంగతనం సంఘటన ఆధారంగా ఢిల్లీపోలీసుల కోరికపై వీరు అరెస్టుచేయబడ్డారు.

వీరి అరెస్టు వ్యాపారస్తుల్లో ఆలజడి కలిగించింది.

నిన్న వీరిరువురిని ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జిముందు హాజరుపరచగా శ్రీమానిక్ షాను కోర్టు కస్టడీలో ఉంచారు. శ్రీనరసింహారావును 10 వేల సెక్యూరిటీ,మరో 10 వేలకు బాండు పుచ్చుకొని బెయిలుపై విడుదలచేశారు.

ఢిల్లీలోని ఫయిజ్ బజార్ పోలీసుల దర్యాప్తుకై రేపు వీరిని ఢిల్లి పంపుతారు.

రాష్ట్రాలమధ్య హిందీలో పత్ర వ్యవహారం

ఈతరంలో సాధ్యంకాదని శ్రీ సంజీవరెడ్డి

మధురై, ఏప్రిల్ 17

మనదేశంలో రాష్ట్రాల మధ్య పత్ర వ్యవహారానికి హిందీభాష ఉపయోగించడం యీ తరంలో జరిగేదికాదనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి తన గౌరవార్థం జరిగిన ఒక విందు సందర్భంగా గతరాత్రిఅన్నారు.

ఇంగ్లీషు భాష చాలాకాలం రవకూ కొనసాగగలదు. అప్పటికి యీ తరము వారి నిల్లలంతా పెద్దవారవుతారుఅని ఆయనఅన్నారు.

శాసనసభ స్పీకర్ శ్రీనగరు ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

సవరింపబడిన పర్యటనకార్యక్రమం ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, ఏప్రిల్ 17వ తేదిమధ్యాహ్నం 2-35 గం.కు విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడతారు. హృషికేశ్, శ్రీనగర్‌లని కూడ సందర్శించి మే 7వతేది మధ్యాహ్నం 2-10 గ.కు హైద్రాబాద్‌కుతిరిగివస్తారు.

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీమతి మాసుమా బేగం ఏప్రిల్ 18వ తేదీ రాత్రి 7-40గం.కు బయలుదేరి నిడదవోలు వెడతారు. తరువాత ఖన్నాపూర్, పాలకొల్లు, నర్సాపూర్, గుమ్మంపాడు, తణుకులనికూడా సందర్శిస్తారు. ఏప్రిల్ 21వతేది ఉదయం 5-35 గం.కు రాజధానికిచేరుకుంటారు

పెకింగు యూనివర్సిటీ అధ్యక్షుని బర్తరఫ్

చైనాలో కుటుంబ నియంత్రణం అవసరమని వాదించినందుకు

పెకింగ్, ఏప్రిల్ 17

చైనా కమ్యూనిస్టుప్రభుత్వజనాభా విధానాన్ని విమర్శిస్తున్న ప్రొఫెసర్ మేయిన్ చూ (78)ను పెకింగ్ యూనివర్సిటీ అధ్యక్షుపదవినుండి తొలగించి ఆతనిస్థానే మాజీ ఉపాధ్యక్షుడు లూపింగ్‌ను నియమించారు. అమెరికాలో విద్యనార్జించిన ఆర్థిక నిపుణుడు మేయిన్ చూ 1951 నుండి పెకింగు యూనివర్సిటీ అధ్యక్షుడుగా ఉంటున్నారు. చైనాలోని 650 మిలియను జనాభా, ప్రగతికి ఆటంకం కాబట్టి కుటుంబ నియంత్రణాన్ని ఆయన ప్రతిపాదించాడు. ఎంతజనాభాఉంటేఅంతే మానవశక్తి దేశానికున్నట్లేఅని ప్రభుత్వాభిప్రాయం.

ఆయన బర్తరఫ్‌కు కారణం తెలుపబడలేదు.

లెబనాన్ వాణిజ్య నౌక ముంపు

నార్‌ఫోక్, ఏప్రిల్ 17

23 సిబ్బందిగల వాణిజ్య నౌక ఒకటి వర్జీనియా కోస్తాలో నిన్న మునిగినది. ఈ నౌకా సిబ్బందిలో ఎవరూ గాయపడలేదు. 2847 టన్నుల ఈ వాణిజ్య నౌకపై లెబనాన్ పతాకం ఎగురుతున్నది. ఇది రాటర్ డామ్‌కు వెళ్ళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

విజయవాడలో గత ఆదివారంనాడు జరిగిన వెనుకబడిన జాతుల మహాసభలో ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్యను పదవ మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీగడ్డం జోనాతన్ సన్మానించారు.

భారతీయులకు చేయెత్తి నమస్కరించాలి

దేశాభివృద్ధికి వారు నిరంతరం శ్రమిస్తున్నారని కెయిరోలో నాసర్ ప్రకటన

కెయిరో, ఏప్రిల్ 17

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రజల పోరాటంవల్ల భారతీయ నాయకులు ప్రజల సానుభూతికి వారు అందజేస్తున్న బలానికి ప్రెసిడెంటు నాసర్ ఇక్కడ అభినందనలు తెలిపారు.

ప్రెసిడెంటు నాసర్ తన18 దినాల ఇండియా-పాకిస్తాన్ పర్యటన ముగించుకొని నిన్న ఇక్కడికిచేరిన తర్వాత గంటలోగానే ఏర్పాటైన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ తనకు ఢిల్లీలో యీయబడిన స్వాగతంవల్ల ముగ్ధుడనయ్యానని తాను డెమాస్కస్‌లో అరబ్ జాతీయవాదులమధ్య ఉన్నట్లే భావించానని అన్నారు.

దేశ సర్వతో ముఖాభివృద్ధికి, పారిశ్రామికీకరణకుగాను చెమటోడ్చి కష్టపడి పనిచేసే భారతీయులకు చేయెత్తి నమస్కరించాలంటు ప్రెసిడెంటు నాసర్ భారతీయులు తమ సమస్యల పరిష్కారానికి జీవితప్రమాణాల అభివృద్ధికి నిరంతరము శ్రమిస్తున్నారన్నారు.

నాసర్‌ను శాంతి వీరుడుగా పేర్కొంటూ వివాదాలుచేస్తూప్రశ్నించడమైన స్వాగతం. ఊరేగింపు నిన్న కెయిరోలో జరిగాయి.

1956లో జరిగిన సూయజ్ యుద్ధం తదుపరి అరబ్ ప్రయోజనాలపట్ల సానుభూతి చూపుతున్నారంటూ మొట్టమొదటిసారిగా ఇండియాను, పాకిస్తాన్‌ను కలిపి నాసర్ పేర్కొన్నారు. సూయజ్ వ్యవహారంలో ఈజిప్ట్ వ్యతిరేక విధానం అనుసరించిన మాజీపాక్ ప్రధాని పాచ్. ఎస్. సుహ్రావర్దీని నాసర్ విమర్శించారు. తానులాహోరుకు వెళ్ళనుగాని సుహ్రావర్దీ మాత్రం అవినీతి లంచగొండి నేరాలకు విచారింపబడుతున్నాడనిఆయనవ్యంగ్యంగా ప్రస్తావించారు. ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌ను ఆయన అభినందించాడు.

నిన్న పాకిస్తాన్ పర్యటన ముగించుకొని బయలుదేరేప్పుడు నాసర్-అయూబులు సంయుక్త ప్రకటనచేస్తూ శిఖరాగ్ర సమావేశం విజయవంతం కావాలన్న ఆశాభావం వెల్లడించి ఉన్నారు.

భారత ప్రధానినెహ్రూ, భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌లతో తాను చర్చించానని వారు అరబ్ జాతీయతను బలపరిచారని నాసర్ అన్నారు. ఇండియా నలుమూలలా తిరిగాను,ఎల్లలోట్ల అరబ్ ప్రజలపట్ల భారతీయుల సానుభూతిప్రకటించారు అనినాసర్ పేర్కొన్నారు.

జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి నగరానికి రాక

హైద్రాబాద్, ఏప్రిల్ 17

శృంగేరీ శారదా పీఠానికి వెందిన జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి ఏప్రిల్ 19వతేదీన సాయంత్రం జడ్చెర్ల నుండి హైద్రాబాదు వస్తారు. మరునాటివరకు ఆయన కిషన్‌బాగ్‌లో ఉంటారు. 20వ తేదీన సాయంత్రం ఆయన తన బృందంతోసహా బేగంబజార్‌లోని సనాతనధర్మ సభకు వెళుతారు. అక్కడినుండి ప్రశాసగిర్జీతో మీదుగా నగర ప్రధాన వీధుల్లో ఊరేగింపు జరుగుతుంది.

జగద్గురు శ్రీ శంకరాచార్యస్వామి నగరంలో నెలదినాలకు గ్రైగా వుంటారు.

222 పూర్వ విస్తరణ బ్లాకుల కేటాయింపు

కేంద్ర సమాజ వికాస మంత్రాంగంచే ఆంధ్రప్రదేశ్‌కు 22

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖ 11 రాష్ట్ర ప్రభుత్వాలకు 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు 222 పూర్వ విస్తరణ బ్లాకులను కేటాయించింది.

ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన పూర్వ విస్తరణ బ్లాకుల సంఖ్య 22. ఏ ప్రాంతంలో బ్లాకులు ఏర్పాటుచేయాలి అనే ది ఆయా ప్రాంతాలలోని ప్రజలు ప్రదర్శించే స్వయం సహాయక శక్తినిబట్టి నిర్ణయించడం జరుగుతుంది

ఇరిగేషను సౌకర్యాలు, లేదా తగినంత వర్షపాతం ఉండి గోధుమ, వరి సాగు అవుతున్న ప్రాంతాలలో ఈ కొత్త బ్లాకులను ముఖ్యంగా ఏర్పాటు చేయాలని రాష్ట్రి ప్రభుత్వాలకు సూచించడం జరిగింది. ఈ విషయంలో గ్రామదాన గ్రామాలకు, వెనుకబడిన తరగతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. అయితే వీలైనంతవరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బ్లాకులు ఏర్పడేట్టు చూడడం అవుతుంది. కొత్త బ్లాకులను పాత బ్లాకుల పక్క పక్కనే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేకాక వ్యవసాయ కళాశాలలు, పశు వైద్య కళాశాలలు, విస్తరణ శిక్షణ కేంద్రాల సమీపంలో బ్లాకులు ఏర్పాటు అయేట్లు చూస్తారు.

అంగడికి ప్రారంభోత్సవం

సికింద్రాబాద్, ఏప్రిల్ 17

పటుజూరాబాద్ తాలూకాలోగల కమలాపురము గ్రామములో వార అంగడి, (సంత)కి శ్రీ జె. యోక్కారావు (జిల్లా పరిషత్ అధ్యక్షులు, కరీంనగరం)చే ప్రారంభోత్సవం ఇటీవల జరుపబడినది. ఇకపై ఈ కమలాపుర గ్రామములో ప్రతి మంగళవారము అంగడి జరుపబడును.

శ్రీమైథిలీశరణగుప్త రాష్ట్రపతిచే అభినందన గ్రంథ బహూకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రఖ్యాత హిందీకవి శ్రీమైథిలీశరణ గుప్తకు యీవేళ రాష్ట్రపతిభవనంలో జరిగిన సన్మానోత్సవమందు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ వెయ్యి పుటలుగల ఒక అభినందన గ్రంథాన్ని బహూకరించారు. ఆయన హిందీ కవి మాత్రమేకాక స్వాతంత్ర్య యోధులకు స్ఫూర్తికలిగించిన జాతీయరచన లెన్నోచేశారని రాష్ట్రపతి అన్నాడు. తొలిరోజుల్లో తాము శ్రీమైథిలీశరణ గుప్తవ్రాసిన "భారత-భారత" గ్రంథం నుండి ఎన్నో గీతాల్ని పాడేవారమన్నారు. ఆయన గ్రంథాలు చవుకగా ప్రజలకు అందించాలన్నారు.

కాశీ విశ్వవిద్యాలయం హిందీశాఖ అధ్యక్షుడు డా॥ హజారీ ప్రసాద్ ద్వివేదీ కూడా ప్రసంగించారు.

దక్షిణ రాష్ట్రాల సమష్టి రిజర్వు పోలీసు సిబ్బంది

చేరుటకు కేరళ అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రస్తుతం ఆంధ్ర, మైసూర్, మద్రాస్ రాష్ట్రాలవరకే పరిమితంగా ఉన్న సమష్టి రిజర్వు పోలీసులో కేరళ రాష్ట్రము గూడ ఇక చేరగలదు.

కేరళ యీ స్కీములో చేరనున్నందున యితర రాష్ట్రాల ఐ. జి. పి. లతో కేరళ ఐ. జి. పి. వివరాల పరిశీలింపగలరు. కేంద్ర హోం మంత్రి శ్రీ జి. బి. పంత్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమైన దక్షిణ ప్రాంతీయ మండలికి కేరళ రిజర్వు పోలీసు సిబ్బందిలో చేర తన నిర్ణయాన్ని తెలిపినది. అవసర పరిస్థితులలో యీ రిజర్వు పోలీసును ఉపయోగించుకొనవచ్చును కావున ప్రత్యేకంగా యిటి సిబ్బంది నిర్వహణకై చేయబడే ఖర్చు యిప్పుడు చాలావరకు తగ్గగలదని కేంద్ర హోం మంత్రి అభిప్రాయపడినారు.

నేటి సమావేశానికి మద్రాసు ముఖ్యమంత్రి కామరాజనాడార్, కేరళ ముఖ్యమంత్రి పట్టంతాను పిళ్ళై, ఆంధ్ర ముఖ్యమంత్రి డి. సంజీవయ్య, కేంద్ర డిప్యూటీ హోం మంత్రి బి. నందా లెట్ అఖ్వా, ఇంకా సి. సుబ్రహ్మణ్యం, ఎం. భక్తవత్సలం, డాక్టర్ కె. పాండ్లే, కె.వి. రంగారెడ్డి గారలు హాజరయినారు.

దక్షిణ ప్రాంతీయ మండలలోని భాషా విషయక అల్ప సంఖ్యాకుల గూర్చి మంత్రి మండలి కమిటీ సిద్ధం చేసిన నివేదిక నేటి సమావేశంలో ప్రధానంగా పరిశీలింపబడినది. ఈ రిపోర్టు ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. భారత ప్రభుత్వ మెమొరాండంలో యీ అల్ప సంఖ్యాకులకు కల్పింపబడిన వివిధ రక్షణలు ఈ రిపోర్టులో ఆమోదింపబడినవి. ఈ రక్షణల అమలు పర్యవేక్షణలో ఎదురయ్యే ఇబ్బందుల చర్చించడానికి ఒక స్థాయీ సంఘం ఏర్పరచబడినది. దీనిలో దక్షిణ ప్రాంతీయ మండలిలోని అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కలదు. భాషా విషయక అల్ప సంఖ్యాక కమీషనర్ దీని సమావేశాలకు ఎల్లప్పుడూ, ఆహ్వానింపబడగలడు.

ప్రాంతీయ విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటుకు నియమించబడిన కమిటీ కార్యకలాపాలు నేడు మండలి సమావేశానికి నివేదింపబడినవి. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు కేంద్రం వడ్డీలేని అప్పులుగానో లేక సబ్సిడిగానో ఈ రాష్ట్రాలకు తగు మొత్తం డబ్బు ఇవ్వాలని కోరబడినది.

ధరల విధాన పరిశీలనకు కమిటీ నియామకం

కొత్త ఢిల్లీ, ఏప్రిల్ 17

మూడవ ప్రణాళిక సంబంధంగా ధరల విధానానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి తగు సిఫారసులు చేయడానికి జాతీయాభివృద్ధి మండలి నేడు 12 గురు సభ్యుల కమిటీని ఏర్పరచినది.

దీనిలో కేంద్రమంత్రులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్లానింగ్ కమిషన్ సభ్యులుకలరు సమావేశాంతాన విడుదలచేయబడినపత్రికాప్రకటనననుసరించి మే 9వ తేదీన జరుగు మండలి సమావేశంలో ఈకమిటీ కార్యక్రమాలాపాలు నిర్ణయింపబడగలవు. ఈకమిటీ ధరల విధానానికి సంబంధించినఅన్ని సమస్యలను ముఖ్యంగా ఆహారధాన్యాల సమస్యలను సమగ్రంగా పరిశీలించగలదు వ్యవసాయఉత్

చిత్ర సీమ

11 ఆస్కార్ అవార్డులు గెల్చుకున్న 'బెన్‌హర్' చిత్రం

అదృష్టం నేనివైపుమొగ్గుతున్నదో తెలుసుకునేందుకు లక్షలాది అమెరికన్ టెలివిజను ప్రేక్షకులకు ఆసక్తి కాలం పట్టలేదు. వాస్తవానికి ఏప్రిల్ 4వ తేదీకి పూర్వమే అంటే హాలీవుడ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్, సైన్సెస్ అకాడమీ 32వ వార్షికబహుమాన ప్రదానోత్సవం జరిగే ఆనాటి రాత్రికి ముందే పత్రికలవారందరూ తోస్యం చెప్పిన రీతిగా ఈయేడూ ఒకే చిత్రం ఎక్కువ "ఆస్కార్ల"ను సంపాదిస్తుందనిఅందరూ భావించారు. 2,200 మంది సభ్యులు గల ఆ అకాడమీ చలనచిత్రకళలో సిద్ధహస్తులైన ఉత్తమ కళాకారులకు ఆ బంగారుపూతవిగ్రహాలు "ఆస్కార్" లనుప్రతియేటా బహూకరిస్తుంటుంది.

గత సంవత్సరం అద్వితీయ సంగీత ప్రధానచలనచిత్రం "జిజి"కి తొమ్మిది ఆస్కార్లు లభించినవి. చలనచిత్ర రంగంలోని ప్రసిద్ధులు కిక్కిరిసిపోయిన ఒక హాలీవుడ్ థియేటరులో జరిపిన ఆ బహుమాన ప్రదానోత్సవంలో ఒక్క బెన్-హర్ కే 11 బహుమానాలు లభించినవి. అకాడమీ చరిత్రలో ముందెన్నడూ ఇన్ని ఆస్కార్లు ఏఒక్క చలనచిత్రానికి వచ్చి ఉండలేదు.

ఉత్తమఛాయాగ్రహణం, సంగీతం, కళా దర్శకత్వం (రంగుల ఫిల్ము) దుస్తుల రూపకల్పన (రంగులఫిల్ము), స్పెషల్ ఎఫెక్టులు, శబ్ద గ్రహణం, ఎడిటింగులతోపాటు ఉత్తమ సహాయ నటుడు (హూన్ గ్రిఫిత్) ఉత్తమ నటుడు (చార్లటన్ హెస్టన్) ఉత్తమ దర్శకుడు (విలియమ్ వైలర్)-ఈయనకిది మూడవ ఆస్కార్ - ఉత్తమ నిర్మాణబహుమానాలన్నీ బెన్‌హర్ కే వచ్చినవి.

లక్షలాది డాలర్లు వెచ్చించి నిర్మించిన బ్రహ్మాండమైన త్రైలెటు గాథ అది. హృదయాలను కలచివైచే రసవత్తర చిత్రం. బెన్‌హర్ నవల, నాటకం, త్రైలెటు చలనచిత్రంగా అనేక శతాబ్దాలుగా ప్రజలను ఆకర్షిస్తున్నది. క్రూరత్వం స్వేచ్ఛలమధ్యవైరుధ్యాన్ని చూపిస్తూ దానిలో నాయకుడు చిన్ననాటి స్నేహితుని వంచనకు బలియై అనేక తీవ్రకష్టాలుపాలై పగ తీర్చుకోవడంలో తన లక్ష్యం సాధించుకొని చివరకు కాల్వారిలో ఆస్తిని పరిత్యాగంచేసినట్లు చూపించే ప్రముఖ చిత్రం అది. ఈ నూతన నిర్మాణంలో రాజకీయ వైరుధ్యం, క్రూరత్వం ప్రతీకారచర్య తీసుకొనటంలో మానవాభీష్టాలు అద్భుత సంఘటనలు, నిర్దిష్టత ఇందులో గొప్పగా చూపబడ్డాయి.

క్లోజప్పులోనేమిటి, వందలాది ప్రజలు నటించే లాంగ్ షాట్లలోనేమి, ప్రతి దృశ్యమూ ప్రేక్షకులను కవ్వించివేస్తుంది. కథలోని దేశకాల పరిస్థితులను యథాతథంగా చూపించేటందుకు నిర్మాతలు తీసుకున్న శ్రమ, అద్భుత ఛాయాగ్రహణం ఆ నిర్మాణానికి వన్నె దెచ్చినవి.

అయితే ప్రధాన భూమిక వహించిన చార్లటన్ హెస్టన్ రస పుష్టితో నటించినా, క్రూరుడు, జిత్తులమారి మెస్సాలాగా నటించిన స్టీఫెన్ బాయిడ్ హెస్టన్‌ను నటనలో అధిగమించాడని మనకు తట్టుతుంది. కాని ఎన్నికలవిధానం (బాయిడ్‌నుతారగా లెక్కవేయాలా లేక సహాయ నటుడుగాలెక్కవేయాలో నిర్ణయించలేకపోవటం) మూలంగా ఆ యువనటునకు అన్యాయం జరిగింది. అయితే చమత్కారంగా హాస్య రసౌచిత్యంగా అరబ్ షేక్ పాత్రను పోషించిన హైగ్రిఫిత్ ఉత్తమ సహాయ నటుడు బహుమతి పొందాడు.

కాని ఒక వర్గపు బహుమానం బెన్‌హూర్ సంపాదించలేకపోయింది. అదేమిటంటే ఇతర ప్రచురణల ననుసరించి స్క్రీన్‌ప్లే రచించటం. ఈ బహుమానం జాన్ త్రెయిన్ నవల ఆధారంగా నిర్మింపబడిన బ్రిటిషు చిత్రం "రూమ్‌టాప్"కు దక్కింది. ఉత్తమ చిత్ర బహుమానానికి కూడా దీనినే నామినేటుచేశారు.

ఈ చిత్రానికి ఈబహుమానంరాకపోయినా దీనిలో నటించిన ఫ్రెంచి నటి సిమోన్ సిగ్నోర్ కి ఉత్తమ నటి "ఆస్కార్" బహుమానం వచ్చింది. ఒక గొప్పింటిపిల్లతో సంబంధం పెట్టుకొన్న యువభర్తచే తిరస్కరింపబడిన ప్రౌఢాంగనగా ఆమె నటన మరపురానిదిగాఉంటుంది. ఈమెకు బహుమానం వచ్చినందుకు ప్రేక్షకులు ఎక్కువగా హర్షధ్వానాలుచేశారు.

"ది డైరీ ఆఫ్ యానీ ఫ్రాంక్" చిత్రంలో గృహలక్ష్మి శ్రీమతి షాన్ డాన్‌గా మానవత్వం ఉట్టిపడేటట్లు నటించినందుకు షెర్లీ వింటర్స్‌కు ఉత్తమ సహాయనటి "ఆస్కార్" లభించింది. నలుపు తెలుపులలో ప్రజల్లో ఉత్తమకళాతత్వం,ఉత్తమ నాయాగ్రహణ బహుమానాలు ఈ "ది డైరీ ఆఫ్ యానీఫ్రాంక్" చిత్రానికి దక్కినవి. ఈ ఏడాది అకాడమీ బహుమానాలు ఎవార్డులను ఆధారంగా చేసుకొని ఇతర మార్కెట్టులకొరకు కృషి చాలా అవసరం

కంఖూ ఫిలింగు వారి "నమ్మిన బంటు" నిర్మాత-యార్లగడ్డ వెంకన్న చౌదరి, డైరెక్షన్- ఆదుర్తి సుబ్బారావు. రచయిత- సుందర సత్యనారాయణ, సంగీత పరిచయం పొందింది.

శారదావారి "జయభేరి" నిర్మాత వానిరెడ్డి నారాయణరావు. డైరెక్షను సి.పుల్లయ్య, రచయిత ఆత్రేయ. మెరిటు సర్టిఫికేటు పొందింది.

నవశక్తివారి "మాయింటి మహాలక్ష్మి" నిర్మాత- సి. గంగాధరరావు డైరెక్షను-గుత్తారామినీడు, రచయిత కె. ప్రత్యేగాత్మ, మెరిటు సర్టిఫికేటు పొందింది. (ఈమూడూ నవయుగ ఫిల్ముస్వారు పంపిణీ చేసిన చిత్రాలు) నమ్మినబంటు ప్రదర్శన జరుగునుండగనే నవతదినోత్సవం జరుగుతోంది సందర్భములోనే రజత పతకము పొందడము విశేషం.

అంతర్జాతీయ మార్కెట్టును హిందీ నిర్మాతలవలె సంపాదించుటకు అడ్డంకులుగాఉన్న వానిని తొలగించివేయుట చాలా అవసరము. నిర్మాతలు తమ చిత్రములను బహుళంగా ప్రచారము గావించుట ప్రారంభించవలెను. చిత్రమునకు 16 యం.యం. కాపీలను ప్రింటుగావించి వీలున్నప్పుడల్లా అంతర్జాతీయ మార్కెట్టులో ప్రదర్శింపజేయుట ఎంతైనా అవసరం. ఢిల్లీలోని రాయబార కార్యాలయములలో అంతర్జాతీయ విషయములు పరిశీలించే మంత్రిత్వశాఖకు అనుబంధించబడ్డ సంస్కృతిశాఖలలోను సంబంధము పెంచుకొని కృషి చేయవలెను.

శ్రీనాగిరెడ్డి ఫిలిం ఫెడరేషను ప్రెసిడెంటుగా ఈ సందర్భంలో ఎన్నికవడంకూడా ఎంతో ముదావహం. అంతేకాక ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఉజ్వలభవిష్యత్తుచూపించే చిహ్నం.

ప్రసాదు ఆర్టు పిక్చర్సువారి ఇల్లరికం కూడాయీసారి భారత ప్రభుత్వ బహుమతిపొందింది. ఈచిత్రంమద్రాసు ఫిలింఫేర్ అసోసియేషను వారిచే ఉత్తమ రచనగా గణింపబడినది.

నిర్మాత-ఎ.వి.సుబ్బారావు, డైరెక్షన్ టి. ప్రకాశరావు, రచయిత సదాశివబ్రహ్మం.

రైల్వేరక్షణదళం: డాక్యుమెంటరీ

రైల్వేరక్షణదళం అనే పేరుతో ఏప్రిలు 15న విడుదల అయిన ఫిల్ము డివిజనువారి డాక్యుమెంటరీ చిత్రంలో దేశంలోని 35,000 మైళ్ల నిడివిగల రైలుమార్గాన్ని అధికారులు ఎలా సంరక్షిస్తున్నదీ వివరించబడింది. రైల్వే ఆస్తులను సామానును దొంగలు ఎత్తుకుపోకుండా కాపాడడంలోను అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలార్పివేయడంలోనూ సిబ్బందికి ఎలాంటి శిక్షణ యివ్వబడుతున్నదీ చిత్రంలో చూడవచ్చును. రైల్వేరక్షణదళంలోని ఆఫీసర్లకు సిబ్బందికి తర్ఫీదు యివ్వడానికి ప్రతి రైల్వేలో ప్రస్తుతం ఒక కేంద్రం ఏర్పాటుచేయబడింది.

ఈనెల 10నుండి 17 వరకు రైల్వే వారోత్సవాలు జరుపబడినసందర్భంగా యీ చిత్రం విడుదలైంది.

కొత్త వార్తాచిత్రం విడుదల

ప్రెసిడెంటు బాసర్ భారతదేశ పర్యటనకు సంబంధించిన దృశ్యాలు యీవారాంతంలో విడుదల అయిన ఫిల్ము డివిజను వార్తాచిత్రంలో పొందుపరచబడ్డాయి. ఖాట్రా నంగల్ దామోదరలోయ ప్రాజెక్టులసందర్శన అలిఘర్ విశ్వవిద్యాలయ సందర్శనం, మద్రాసులో ఫిలింకళాకారులు ఏర్పాటుచేసిన స్వాగతసభ, బొంబాయిలో సంయుక్తఅరబ్ రిపబ్లిక్ ప్రత్తి ఉత్సవ ప్రారంభం మొదలైనవాటికి సంబంధించినదృశ్యాలు అందులో ఉన్నాయి. భారతవైమానిక దళ దినోత్సవ దృశ్యాలు కాంబేలో నూనె గనుల అన్వేషణకు సంబంధించిన దృశ్యాలు కూడ చూడవచ్చు.

బ్రిటనులో రకరకాల డాక్యుమెంటరీ చిత్రాలు

1920 లో బ్రిటనులో ఎంపైర్ మార్కెటింగు బోర్డుఫిలిమ్ యూనిట్ జనరల్ పోస్టాఫీసు ఫిలిం యూనిటు ఏర్పడినవి. జాను గ్రియర్సను, బాసిల్ రైటు, హారీవాటు, ఎడ్గార్ ఆన్‌స్టీ వంటి ప్రముఖ నటులను తమ చిత్రాలలోకి తీసికొన వారంభించినవి. అప్పటి నుంచి డాక్యుమెంటరీ చిత్రాలను తయారు చేయడంలో బ్రిటనుదే పైచేయిగా ఉంటూ వచ్చింది. యుద్ధరోజులలో "బిటెన్ టు బ్రిటన్" "ఫైర్స్ ఫర్ స్టార్టెడు" "డిజెర్టు విక్టరీ" "వెస్టర్న్ అప్రోచెస్" వంటి డాక్యుమెంటరీ చిత్రాలు తయారైనవి. చాలా రకాల డాక్యుమెంటరీలు ఇంకా తయారవుతున్నవి. వీటిలోకొన్నింటికి అంతర్జాతీయ ఉత్సవాలలో బహుమతులుకూడావస్తున్నాయి. మామూలు నాటివిని బ్రిటను సినిమా ప్రదర్శనశాలలో చూపించరు. ఫిలింక్లబ్బులోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ డాక్యుమెంటరీ చిత్రాలంటే మోజు ఎక్కువ. పారిశ్రామిక సంస్థలలోనూ, యువజన సంఘాలలోనూ కూడా డాక్యుమెంటరీ చిత్రాలంటే మోజుఉన్నది. కేంద్ర సమాచారశాఖ కేంద్రాలయం-ప్రదర్శన మందిరం లేని గ్రంథాలయాలలో ప్రపంచంలోకెల్ల పెద్దది. అందులో 2000డాక్యుమెంటరీ చిత్రాలున్నవి. 20,000 సంస్థలకు ఫిలింలనుఇస్తూంటుంది.

బ్రిటనులో రెండవ పెద్ద గ్రంథాలయం పెట్రోలియం ఫిల్ముస్ బ్యూరో దాదాపు ఇరవై సంవత్సరాలనుంచి పనిచేస్తోంది. నూనెపరిశ్రమభోగట్టాకు సంబంధించిన చాలా ఫిలింలను సప్లయి చేస్తూంటుంది.

మొట్టమొదటి బి.బి.సి. ఫిలిం "ది వాయిస్ ఆఫ్ బ్రిటన్" ను జాన్ గ్రియర్‌సన్ తయారుచేశారు. ఆరోజులలో టెలివిజన్ ఇంకారాలేదు ఆతరువాత మళ్ళీ యీ సంవత్సరందాకా-బి.బి.సి. కార్యక్రమాలను వివరించే డాక్యుమెంటరీ తయారుకాలేదు. "దిస్ ఈజ్ ది బి.బి.సి."అనే డాక్యుమెంటరీనిబి.బి.సి. టెలివిజను సర్వీసు తయారుచేసింది

లండను నుంచి బర్మింగ్ హాముకు మొదటి మోటారురోడ్డు ప్రారంభోత్సవం ఇటీవలజరిగింది. వాతావరణ పరిస్థితి అనుకూలముగా లేకపోయినా 19 నెలల్లో ఈ55మైళ్లరోడ్డును అయిదు కౌంటీలలోనిపంటచేలల్లోగుండా ఎట్లా నిర్మించినదీ వివరించే అరగంట- రంగురంగులచిత్రం "మోటార్ వే" తయారుచేశారు, కంట్రాక్టర్లు జాన్ లేయిగ్ అండు సన్ లిమిటెడ్.

నూనె ఎక్కువ ఉన్నదీ కనిపెట్టడంలో హెలికాప్టర్ యేవిధంగా సహాయపడేదీ వివరించుతుంది. జేమ్సు హిల్ ప్రొడక్సు లిమిటెడు బ్రిటిషు పెట్రోలియం కంపెనీ లిమిటెడ్‌కోసం తయారుచేసిన డాక్యుమెంటరీ "పైప్ హుక్" రంగులలో తీశారు. 1959 టుకిన్ చలనచిత్రోత్సవంలో బహుమతి లభించింది దీనికి

కేంద్రసమాచారశాఖకార్యాలయం కోసం బేసిసు ఫిల్ము లిమిటెడుతయారుచేసిన డాక్యుమెంటరీ "డిజైన్డు ఇన్ బ్రిటను" బ్రిటనులో మోటారుకార్లూ విమానాలూ తెరలవంటి రకరకాల వస్తువులు ఎట్లాతయారవుతున్నదీ వివరించుతుంది యీచిత్రం

మలయాళ ఫిలిం యూనిటు తయారుచేసిన డాక్యుమెంటరీ "అవర్ స్టోరీ ఇన్ స్టాంప్సు" కొత్త స్టాంప్సుతయారుచేసేపద్ధతి వివరాలను చూపించుతుంది.

జాన్ లిటిల్ ఫీల్డు

అప్పులు, సబ్సిడీలు ఎవరికి చెందాలో వార్తాచెందటంలేదు

ప్లానింగ్ మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 17

గ్రామాభివృద్ధి విజయానికి ప్రజలు సంపూర్ణ సహకారం, సహాయం కావాలని" యిటీవల నందికొట్కూరు పంచాయతిసమితి ఆధ్వర్యాన తర్తూరు గ్రామంలో జరిగిన "వికాసమేళా"లో ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిచెప్పారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి ఉపన్యసిస్తూ యింకా ఇలాఅన్నారు.

"ప్రణాళికా మంత్రిగా- స్థానిక స్వపరిపాలనమంత్రిగా నేను కోరేదేమంటే మేము తలపెట్టిన కార్యక్రమములు, ప్రణాళిక మంచిగాను, న్యాయంగా గ్రామాలకుపయోగపడుతున్నవా? లేదా మీరుతెలుసుకొని మాకుసలహాలిస్తే మేము ప్రజలకుపయోగపడే ప్రణాళికలనే అమలుపరచగలము, ఈసహాయాన్నే మీసహకారంగా గుర్తించగలము.

గ్రామసేవకులు ఎరువుల సేకరణను గురించి తమరిపోర్టులలో ప్రతిగ్రామంలోకొన్ని టన్నులు మంచి ఎరువును తయారుచేయనట్లు వ్రాసుకొని వుంటారు.అలాఅయితే మనం కొత్తగూడెములో ఎరువుల ఫ్యాక్టరి నిర్మించుకోనవసరంలేదు. మేము సదుద్దేశంతోనే ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమము ఎంతవరకు సక్రమంగా జరుగుతున్నది ఉద్యోగస్తుల ద్వారా తెలుసుకుంటాము. వారు సక్రమంగా రిపోర్టు మాకు పంపుతున్నారా? లేదా అనేది మీరు తెలుసుకొని మాకుతెల్పితే మాకదే మీ సహకారము. అందుకే ఉద్యోగస్తులు తప్పు చేస్తున్నారనే ఆరోపణ పోయేందుకు గ్రామ పంచాయతీలకే పరిపాలనను అప్పగించాము. మేము తలపెట్టిన కార్యక్రమాలు గ్రామాల కవసరములేనివి వారే పరిష్కరించుకోవచ్చును.

మన ప్రభుత్వము ప్రతిపౌరుడు ఆర్థికంగా అభివృద్ధి జెందాలని ప్రణాళికలను వ్యవసాయాభివృద్ధి జెందాలని రకరకాల అప్పులను మంజూరు చేస్తున్నది. కాని ఆఅప్పులు, సబ్సిడీలు ఎవరికిచెందాలోవారికి చెందడములేదు. అన్నీ అప్పులు సబ్సిడీలు ఒకరే పొందుతున్నారు. అందుకే ఇలాంటి విషయములు ప్రభుత్వదృష్టికి తేవడమే మీ సహకారము. ఇప్పుడు అలాకాదు.తమ గ్రామపంచాయతీ న్యాయంగా చేసేందుకు వీలుకలిగించాము. వ్యవసాయాభివృద్ధి కష్టాలున్నాయని మీలో బాధపడడముకంటే ప్రభుత్వానికి తెల్పి సహకారం సలహాలు పొందాలి,

ముఖ్యంగా ప్రతిగ్రామ పంచాయతీ అధ్యక్షులు తమ గ్రామానికి ఏది అవసరమో దానినే ప్రప్రథమంగా అమలు పరిచి గ్రామాభివృద్ధి చేసుకోవాలి. ప్రతి గ్రామం అభివృద్ధితోపాటు ప్రతి పౌరుడుకూడా ఆర్థికాభివృద్ధిజెందాలి.

బహిరంగసభ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగింది. తర్వాత మూర్వకొండ పంచాయతీ అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డి సమితి వినతి పత్రమును సమర్పించారు.

తర్వాత శాసన సభ్యులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి జిల్లా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, శ్రీ యి. అయ్యపురెడ్డి, శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడారు. తర్తూరు పంచాయతీఅధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డి స్వాగత పత్రమును సమర్పించారు. (మా. వి.)

స్వయంచలన అనువాదక యంత్రాలు

మాస్కోలో విజ్ఞానశాస్త్ర, సాంకేతిక సమాచార సంస్థఒకటి ఉన్నది. సోవియట్ దేశంలో ప్రచురింపబడే అన్ని విజ్ఞానశాస్త్ర, సాంకేతిక ప్రచురణలూ యిక్కడ సేకరింపబడతాయి. అంతేగాక, 85 దేశాలనుండి 50భాషలలోఉన్న పత్రికలు ఇక్కడికి వస్తుంటాయి. ఈ సమాచార సంస్థలో పదిహేను వందలమంది అనువాదకులు, 13,000 మంది బయటిసలహాదారులు, సంపాదకులు, సమీక్షకులు పనిచేస్తున్నారు. అనువాదాన్ని యంత్రాలచేత చేయించడం సాధ్యంకాదా?

1955 లో సోవియటు దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సున్నిత, గణక యంత్ర విజ్ఞాన శాస్త్ర సంస్థకు చెందిన కొందరు విజ్ఞాన శాస్త్రవేత్తలు "బి.ఇ.ఎస్. ఎం." ఎలక్ట్రానిక్ గణకయంత్ర సహాయంతో ఇంగ్లీషునుండి రష్యను భాషలోకి అనువదించడానికిఒకపద్ధతిని రూపొందించారు.

జర్మనీ భాషలోనూ, ఇంగ్లీషు భాషలోనూ దాదాపు 400,000 మాటలున్నాయి. వాటిలో 5,000 మాటలు తరుచుగా ఉపయోగింపబడుతూవుంటాయి. విజ్ఞానశాస్త్ర, సాంకేతిక విషయాలలో ఉపయోగింపబడే పదజాలంకంకాతక్కువ.

952 ఇంగ్లీషుపదాలతోనూ, 1,972 రష్యను పదాలతోనూకూడావున్న "బి.ఇ.ఎస్.ఎం." యంత్రం అప్పుడే కొన్ని గణితసమస్యలను, "సైన్సు" పత్రికలోనికొన్ని వ్యాసాలనూ, చార్లెస్ డికెన్సు నవల "డేవిడ్ కాపర్ ఫీల్డు"లోని కొన్ని భాగాలను అనువదించగలిగింది.

యంత్రాల సహాయంతో అనువాదాన్ని చేయించే పద్ధతిలో రెండు భాషలలోని అక్షరాలకూ అంకెలు. పదాలకు సంకేతాలు యేర్పరచబడుతాయి. ఉదాహరణకు "ఎ"కి 16, "బి"కి 06, "సి"కి 13-ఇలా అంకెలు యేర్పాటు చేయబడుతాయి. ఒక "మెకానికల్" నిఘంటువు సహాయంతో అనువాదంజరిసింపబడుతుంది. ఈమెకానికల్ నిఘంటువు రెండు భాగాలుగాఉంటుంది. ఉదాహరణకు ఇంగ్లీషు, రష్యను పదాలు విడివిడిగా యంత్రంలోని "జ్ఞాపకపరికరం" లో కూడబెట్టబడి ఉంటాయి.

అనువదింపబడవలసిన విషయము యంత్రంలో ఉండే రంధ్రాలతో కూడిన కాగితంలేపు పైన ఉంచబడుతుంది. అప్పుడు స్వయంచలన పద్ధతిని అది అనువదింపబడుతుంది.

ప్రస్తుతం సోవియటు దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తులో ఇంగ్లీషు, రష్యను, జర్మను, చైనీస్, జపానీస్ భాషలనుండి యంత్రాల సహాయంతో అనువాదం జరుగుతున్నది. హంగేరియన్; ఫ్రెంచి భాషలనుండి అనువాదం చేయడానికి కూడా యేర్పాట్లు జరుగుతున్నాయి.

గ్రంథాలనుండి విషయాలను నిగ్గరగా చదివే యంత్రాలుగూడా ఇప్పుడు రూపొందింపబడుతున్నాయి.

ప్రూఫు రీడింగుకు యీయంత్రాలు వినియోగింపబడుతాయి. ఇవినిముషానికి 120పదాలచొప్పునచదువుతాయి. త్వరలో నిముషానికి 500-600 పదాలను చదవగలిగే యంత్రాలు రూపొందింపబడుతాయి.

ఏదైనా గ్రంథాన్ని అనువాదంచేసి బిగ్గరగా చదివే యంత్రాలను రూపొందించడానికి పైనచెప్పిన విజయాలు తోడ్పడుతాయి.

—ఎ. వాసిల్యేవ్-చెబొతరేవ్.

వెర్వోర్డు ఆరోగ్యం

ప్రిటోరియా, ఏప్రిల్ 17

దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెండ్రిక్ వెర్వోర్డు క్రమంగా కోలుకుంటున్నట్లు గతరాత్రి వెల్వడిన వైద్య ప్రకటనలో ఉంది. తనకు సంభవించిన యీ ప్రమాద పరిస్థితిపట్ల సానుభూతి ప్రకటించిన వారందరికీ తన కృతజ్ఞతలందజేస్తూ గతరాత్రి వెర్వోర్డు మొట్టమొదటి ప్రకటన చేశాడు.

ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధము

ఆంధ్రప్రదేశము ఏర్పడటంలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతముల విలీనీకరణకు ఒకేస్థాయిలో పరిష్కరించదగిన ముఖ్యమగు ప్రజాసమస్యలు రెండుగా నుండెను. ఒకటి భూసంస్కరణలు, రెండవది మద్యనిషేధము.

భూసంస్కరణలగురించిరాష్ట్రప్రభుత్వము ఒకనిర్ణయానికి రాగలిగిందని చెప్పవచ్చును. మద్యనిషేధముగురించి తాత్వికదృష్టియే లోపించుచున్నట్లు కానవచ్చుచున్నది. మద్యనిషేధాన్ని అమలుకు తెచ్చినచో సత్యాగ్రహాన్ని కూడా విరమించుటకు సిద్ధముగా నున్నానని గాంధీజీ బ్రిటిష్ వారితో చెప్పిన విషయము మరువదగినదికాదు మనరాజ్యాంగములో మద్యనిషేధ కార్యక్రమాన్ని చేర్చుటము నైతిక దృష్టిలో ప్రపంచ ప్రజాతంత్ర రాజ్యాలకే ఛాలెంజీగానున్నది. అహింసా విలువలను, నైతికస్థాయిని సమాజములో పెంపొందించు భూమికమీద యీనిషేధ కార్యక్రమము సూచించబడినది. మద్యనిషేధ కార్యక్రమమే లేనిపక్షాన మనరాజ్యతంత్రములో అహింసావిలువలకుస్థానమిచ్చుప్రత్యక్ష కార్యప్రణాళికయే శూన్యమగును. చట్టంద్వారా మద్యనిషేధము ప్రకటించబడగానే ప్రజలు త్రాగుడు మానగలరని ఎవరుభావించలేదు. అది సంభవముకాజాలదు. మద్యవ్యాపారము అతినీచముగా యెంచబడి, త్రాగుడు యొక్క బహిరంగ ఆచార ప్రచారములుతగ్గగలవనిఆశించబడెను. కాని ఆంధ్రజిల్లాలలో మద్యనిషేధము వల్ల యేసత్ఫరితాలము రాలేదని చెప్పబడుచున్నది. విచక్షణలేకుండా నీరా సంఘాలస్థాపన, పోలీసువారి దుష్ట పర్యవేక్షణ, రాజకీయ పార్టీలు మద్యవ్యాపార, వ్యవహారములలో ప్రత్యక్షముగా పాల్గొని లాభపడుటకు చూడటము యీచెరుపునకు ముఖ్య కారణములనిచెప్పవచ్చును. ప్రక్కగల బొంబాయి, మైసూరురాష్ట్రములలో మద్యనిషేధముఅమలుగురించి ఇంతటి రెడ్డ ప్రస్తావనలు వినరావడంలేదు. హైద్రాబాదురాజ్యంనుండివిడిపోయిన బొరంగాకాదు. లీడర్ మొదలగు ఎనిమిది జిల్లాలలోకూడ మద్యనిషేధము గతసంవత్సరము నుండే అమలుకు తేబడినది. అదేమాదిరి విడిపోయిన తెలంగాణా ప్రాంతం గురించి రాష్ట్రప్రభుత్వము ఏచర్య తీసుకోవడము లేదు. క్రమంగానైనాఆప్రాంతములో మద్యనిషేధము ప్రవేశపెట్టగలమని చెప్పుటకు సాహసించుటలేదు. తెలంగాణా ప్రాంతీయసంఘం తీర్మానము చేయలేదని చెప్పబడుచున్నది. కాని, ప్రాంతీయసంఘానికి యిటువంటి విషయాలతో జోక్యములేనట్లు యిదివరకే స్పష్టమైపోయినది. తెలంగాణములో చేయబడినభూసంస్కరణములను ప్రాంతీయ సంఘముఅభిప్రాయము తీసుకోకుండానే రాష్ట్రప్రభుత్వము మార్చినది. ప్రాంతీయసంఘానికి సంబంధము లేదని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు వాదించినారు. ఆంధ్ర జిల్లాలలో నిషేధమున్నతర్వాత తెలంగాణములో మద్యనిషేధముంటే పునాది కార్యక్రమాన్ని ప్రవేశపెట్టకపోవడము అప్పటిప్రజలనుఅణచివేయడమే యగుచున్నది ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి సభ్యులు, దండి సత్యాగ్రహి శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు గత రెండు సంవత్సరములనుండి నిషేధ కార్యక్రమాన్ని అమలుజరుపుటలో నిర్లక్ష్యంచేయరాదని రాష్ట్రప్రభుత్వానికి నివేదిస్తూవచ్చింది ఇప్పుడు వారు ప్రచారముకుగాను పదయాత్రచేయుచున్నారు. మద్యనిషేధ కార్యక్రమములో తత్పరత, శ్రద్ధ చూపవలెనను ఉద్దేశ్యమే వారికి గలదు తెలంగాణా ప్రాంతాన్ని విస్మరించడము. ముఖ్య పట్టణమగు హైద్రాబాదు నగరము దక్షిణ భారతములోమద్యవ్యాపారానికి ముఖ్యనిలయము కావటం మనఃఖేదాన్ని కల్గించినది ముసగాల పరగణా గ్రామము తెలంగాణా, నల్లగొండ జిల్లాలలో చేర్పబడినవన్న నెపాన పరగణాలో మద్యనిషేధాన్ని సడలించడము, సునః కల్లుగీతకు అవకాశముఈవ్యవటముచేరాష్ట్రప్రభుత్వము తిరోగమన దృష్టిలోనున్నట్లుస్పష్టమగుచున్నది. ఈపరిస్థితులన్ని అహింస యందు నిష్ఠగలవారికి ఆందోళనకరంగానే యున్నవి వీటిని పునఃపరిశీలించి నిర్మాణాత్మకమైన ఒకనిర్దిష్టమార్గానికి రావడం అత్యవసరమై యున్నది. భూసంస్కరణలతోబాటు ప్రదేశమున కంతటికినిఒకేస్థాయి, ప్రగతిలో మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలుకు తేవడము చాలా అవసరము. తెలంగాణ ప్రజలను కృంగదీయుచున్న మద్యపానాన్ని నిషేధించటంలో యిదివరకే చాలా ఆలస్యమైనది. ఇది యదార్థము కాదనటము లేక దానిని అతిశయోక్తిగా యోచించడము అన్యాయమే కాగలదు.

—శ్రీ ఉమ్మెత్తల కేశవరావు

బ్రిటన్‌లో స్థానిక పరిపాలనా సంస్థలు

ప్రజా సౌకర్యాల కల్పనలో వాటి తీరుతెన్నులు

రోడ్లు, విద్యా సౌకర్యాలు, పారిశుద్ధ్య సౌకర్యాలూ, సంక్షేమ కార్యకలాపాలూ, నివాస గృహాలవంటి ప్రజాసౌకర్యాలు బ్రిటన్‌లో స్థానిక సంస్థల ప్రధాన బాధ్యతలు, విద్యుచ్ఛక్తి సప్లయి, ఆసుపత్రులవంటి జాతీయమైన సౌకర్యాల నిర్వహణకు కొన్ని స్థానిక సంస్థలున్నయ్. కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది వీటిని. స్థానిక పరిపాలనా నిర్వహణ సంస్థలలో ఇవి చేరవు. ఇంగ్లండ్‌లో స్థానిక పరిపాలనా నిర్వహణ సంస్థ అంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు ఎన్నుకునే సభ్యులతో యేర్పడే సంస్థ.

ఒక స్థానిక పరిపాలనా నిర్వహణ సంస్థకు ఎవరైనా ఎన్నిక కావాలంటే ఆ సంస్థ అధీన ప్రాంతాలలో భూములో, ఇంకో రకం ఆస్థులో ఉండాలి. ఎన్నుకునే వారికి కూడా అంతే. ఈ ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వానికి పెత్తనమేమీ లేదు. సభ్యులను నియమించే అధికారం కూడా లేదు. స్థానిక పరిపాలనా సంస్థ పనులను అదుపులో పెట్టేందుకు లేదా ఆ సంస్థచేసే పనిని కాదని త్రోసివేసేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి అయిన అధికారి ఎవరూ ఉండడు.

ప్రత్యేక సంస్థ ఉన్న లండన్ నగర సంగతిపోతే మిగతా పెద్ద పట్టణాలన్నింటికీ కౌన్సిల్స్ ఉండడు. ప్రజలు ఎన్నుకునే సభ్యులూ, ఆ సభ్యుల సంఖ్యలో మూడోవంతు "ఎల్డర్ మన్" ఉంటారు. ఒకే ఒక వ్యక్తి సభ్యుడుగానూ "ఎల్డర్ మన్"గానూ కూడా ఉండడానికి వీలులేదు. ఎల్డర్ మనును సభ్యులు ఎన్నుకుంటారు. సభ్యులలో మూడోవంతు ఏటేటా ఎన్నికవుతూంటారు: చాలా ఎక్కువ కాలం పదవిలో ఉన్న వారు పదవీ విరమణ చెయ్యాలి - అయితే మళ్ళీ ఎన్నిక కావచ్చు.

అంటే సభ్యులలో ప్రతి ఒక్కరూ మూడు సంవత్సరాల కొకసారి ఎన్నికలను ఎదుర్కోవలసి ఉంటుంది; కనుక కావాలంటే కొత్త సభ్యులను యీ మూడు సంవత్సరాలలోనే ఎన్నుకునే వీలు ప్రజలకు ఉంటుంది. ఎల్డర్ మన్ పదవీకాలం ఆరు సంవత్సరాలు అయితే మూడు సంవత్సరాల కొకసారిసగంమంది విరమిస్తూంటారు- వారికి బదులు కొత్తవారిని కౌన్సిలర్లు ఎన్నుకొంటూంటారు. ఒకసారి పదవీ విరమణచేసిన ఎల్డరుమనును మళ్ళీ ఎన్నుకోవచ్చు.

కౌన్సిలర్లూ, ఎల్డర్ మను కలిసి మేయర్‌ను ఎన్నుకుంటారు. మేయరు పదవీకాలం ఒక సంవత్సరం. ఒకసారి పదవి విరమణచేసిన వ్యక్తి మేయర్‌గా మళ్ళీ ఎన్నికకావచ్చు. పెద్ద పెద్ద పట్టణాలలోని మేయర్‌ను లార్డుమేయర్ అని అంటారు.

పోతే మిగతా చిన్న పట్టణాలలో పరిపాలనా నిర్వహ

6 వ సంయుక్త వారము

కథలోను సంగీతములోను నృత్యములలోను ఉన్నతమైన చిత్రం

: తారాగణం :

గుమ్మడి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, హరనాథ్, గిరిజ, దేవిక, బి. ఎస్. సరోజ, మీనాకుమారి, ఛాయాదేవి.

అశోక్

హైదరాబాదు.

మనోహర్

సికింద్రాబాదు.

ఆటల సమయాలు :

6 00 మరియు 10-00 గం॥

లక్ష్మి - వరంగల్.

—పూర్ణా రిలీజ్.

(Nima)

27 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ వాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.

రీగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా

హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం

ఆటలు: 6-00 మరియు 9-30 (Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

స్టార్ ల్యాండ్ ప్రొడక్షన్స్

* డాకా *

తా॥ అశోక్ కుమార్, నిరూప్ రాయ్, ప్రాణ్, స్మృతి విశ్వాస్, బద్రిప్రసాద్.

దర్శకత్వం: నానాభాయ్ భట్. సంగీతం: చిత్రగుప్త

ప్యాలెస్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

3 ఆటలు: 6-30 మరియు 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

4 వ క్రిక్కిరిసిన సంయుక్త వారము

ఆదర్శ దాంపత్యాన్ని నిరూపించే అద్భుతమైన కథ.

మహాకవి కాళిదాసు

తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూర్తి, కుచలకుమారి.

దీపక్ ప్యారడైజ్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥ ఆటలు: 5-45 మరియు 9-30 గం॥

(Nima) —నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

డీలక్స్ ఫిలిమ్స్

"అప్నా హోథ్ జగన్నాథ్"

(హిందీ)

తారాగణం: * కిశోర్ కుమార్, * సయీద్ ఖాన్, * రతీ కపూర్, * పద్మాచటర్జీ, * టిటీ ఖాన్, * లీలాచిట్నీస్.

దర్శకత్వం: మోహన్ సైగల్. సంగీతం: ఎస్. డి. బర్మన్. లిరిక్స్: కాయ్ఫీఆజ్మీ.

జమ్ఖండ్ మహల్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాదు.

ఆటలు: 3-30, 6-30, 9-30. ఆటలు: 6-30, 9-30

జమ్ఖండ్ మహల్ లో 18-4-60 నుండి 21-4-60 వరకు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ

(Trupix) —నవయుగ విడుదల.

సంస్కృత వాఙ్మయములో ఆంధ్రుల పాత్ర

[శమీకుమార్ "సాంధ్యశ్రీ"]

ఆంధ్ర వాఙ్మయ చరిత్రను సంపూర్ణంగా తెలిసికోవాలంటే దానికి ఇతర వాఙ్మయాలచరిత్రకుగల సంబంధమేదో మన ఆంధ్రులు ఆ వాఙ్మయాభివృద్ధికెంతవరకు తోడ్పడిరో తెలిసికొనుట అగత్యము. ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి సంబంధించిన ఇతర వాఙ్మయాలలో ముఖ్యమైనవి. సంస్కృత, కన్నడ వాఙ్మయములు. సంస్కృత వాఙ్మయానికి తెలుఁగు వాఙ్మయానికి సన్నిహిత సంబంధముండుటచే ఎన్నోవిధాల మన వాఙ్మయమునకు మాతృ స్వరూపమగనున్నదీ గీర్వాణ వాఙ్మయము.

వాఙ్మయ చరిత్రకారులు గీర్వాణ వాఙ్మయాన్ని, వైదిక వాఙ్మయము, లౌకిక వాఙ్మయమని రెండుగ విభజించారు.

వేదవేదాంగాల తాత్పర్యమే వైదిక వాఙ్మయము. ఈ వైదిక వాఙ్మయము ఆర్యులు గంగా సింధు ప్రాంతాలలో నివసించే కాలంలో రచియింపబడినదిగా చరిత్రకారులు చెప్పుచున్నారు. ఆంధ్రులు అనేక వ్యాఖ్యాన గ్రంథాలను రచించి యిట్టి గీర్వాణ వాఙ్మయాన్ని పోషించారు. అందుకు యెన్నో నిదర్శనాలున్నాయి. వేదత్రయానికి భాష్యము రచించిన విద్యారణ్యస్వామి ఆంధ్రుడు. ఆంధ్రమున బసవపురాణము రచించిన పాల్కురికి సోమనాథుడు ఆంధ్రుడు. బౌద్ధాచార్యుడగు నాగార్జునుడాంధ్రుడు. వీరివలె వైదిక వాఙ్మయ సంబంధమైన గ్రంథరచన యొనర్చిన తెలుఁగువారల పేరులున్నారు.

చరిత్రకారులు విభజించిన రీతిని బట్టి సంస్కృత భాషలోని కావ్య నాటకాదులు, తర్క వ్యాకరణాది శాస్త్రములు లౌకిక వాఙ్మయమను పేరుతోనే వ్యవహరింపబడుచున్నవి కాబట్టి లౌకిక వాఙ్మయమందలి ఆంధ్రులు చేసిన కృషిని చూడాలంటే వైదిక, లౌకిక వాఙ్మయములలో ఆంధ్రులు రచించిన గ్రంథములను పరిశీలించాలి. గీర్వాణ కావ్యచయమంతా ఉత్తరదేశీయులచే దక్షిణాత్యులచే రచింపబడినది. కాళిదాసు, మాఘుడు, భారవి మొదలగు కావ్యకర్తలు ఉత్తరదేశీయులు. భానుడు, విశాఖదత్తుడు మొదలగు నాటకకర్తలుకూడ ఆంధ్రేతరులే! అయితే ఆంధ్రదేశీయులైన కవులులేరని చెప్పడంకాదు. ఉత్తరరామచరిత్రమును రచించిన భవభూతి ఆంధ్రుడు. కృష్ణకర్ణామృతము వ్రాసిన లీలాశుకులు, కృష్ణలీలా తరంగిణి వ్రాసిన నారాయణతీర్థులు కూడ తెలుఁగువారే!

గీర్వాణ సారస్వతంలో కృషి చేసిన మొట్టమొదటి ఆంధ్రులలో సుప్రసిద్ధుడు విద్యానాథుడు. ఇతని నిజనామము "అగస్త్యుడు" ఈతడు సంస్కృతములో పదునాల్గు నాటకములు వ్రాసినట్లు తెలుస్తుంది. ఈమహాకవి "కావ్యాలంకారసంగ్రహ"మను "అలంకార శాస్త్ర గ్రంథ"మున్ని రచించి ఓరుగంటి వీరప్రతాపరుద్రుని కంకితమిచ్చి "ప్రతాపరుద్ర యశోభూషణ"మని నామకరణం చేశాడు. అప్పటినుండే యితనికి విద్యానాథ మహాకవియని బిరుదు వచ్చినది.

ఇతడేగాక ఓరుగంటిఆంధ్రరాజుల కాలంలో మరి కొందరు కవులు సంస్కృతమున గ్రంథ రచన చేశారు. పైన పేర్కొనబడ్డ పాల్కురికి సోమనాథుడు కూడ యీ కాలంవాడే. సంస్కృతమునకు వ్యాసమడెట్లో, ఆంధ్ర భాషకీతడటువంటివాడు. ఈ కవి ఆంధ్రములోనేగాక, సంస్కృతకన్నడ భాషలలో కూడ యెన్నో కావ్యాలు వ్రాశాడు. ఈతని సంస్కృత కృతులలో ముఖ్యమైనవి అన్వయాద కోలాహలము, బసవన పంచగద్య, సోమనాథ భాష్యము.

ఈ కవివరేంద్రుని ఆదరించి పోషించిన ప్రతాపరుద్రుడు కూడ సంస్కృతము నాదరించెను. కవులను ప్రోత్సహించుటయేగాక తాను స్వయముగ కర్ణాటకాంధ్ర సంస్కృతములయందు పాండిత్యంకలిగి కొన్ని కావ్యములను కూడ రచించినవాడు. సంస్కృతములో నీతడు "నీతిసార"మను గ్రంథమును వ్రాసెనని బద్దెనకవి యను ఆంధ్ర కవి యొకడు తన గ్రంథములో వ్రాసెను.

సంస్కృతవాఙ్మయములో తెలుఁగువారు చేసిన కృషియెక్కువగా శాస్త్ర రచనయందే కన్పట్టుచున్నది. ముఖ్యముగా వ్యాకరణ రచనయందును, అలంకార గ్రంథ రచనయందును యెంతో ఖ్యాతి గడించారు. పంచకావ్యములను సమగ్రమైన వ్యాఖ్యానమునచేసి యశోధనుడైన మల్లినాథ సూరి ఆంధ్రుడే! తెలంగాణ బ్రాహ్మణ శాఖకు చెందిన వాడనియు, సెద్ది భట్టను పేరుతో చిన్నతనములో పిలువబడేవాడు. ఒక్క కావ్య రచనయేగాక "ఏకావళి"యను అలంకార గ్రంథమునకు గూడ "తరళ"యను వ్యాఖ్యానము వ్రాసెను. అన్ని శాస్త్రములయందు కూలంకషమైన పాండిత్యము కలిగి మహామహోపాధ్యాయుడై వెలసినాడు. 14 వ శతాబ్దము ఈయన జీవించియున్న కాలము. నాడు మొదలు నేటివరకు యీతని వ్యాఖ్యానములే సర్వజన శరణ్యములై యున్నవి.

ఈ మల్లినాథ సూరిపుత్రుడగు కుమారస్వామియే "ప్రతాపరుద్రీయమునకు" వ్యాఖ్యానము వ్రాసెను. "రత్న పరిణయ"మని దీనికి పేరు. సంస్కృత అలంకార శాస్త్రమునందు అతివరకున్న సిద్ధాంతములన్నియు సూర్చివేసి తన యభిప్రాయములనే సిద్ధాంతీకరించి చివర యశోభూషితుడైనవాడీ యాంధ్రుడే! అతడే జగన్నాథ పండితుడు. అతివరకు ఒక రీతిగ పరిణామము చెందియున్న అలంకార శాస్త్రమునంతయు ఖండించి తన రస సిద్ధాంతము నిలిపినాడు. ఒక్క అలంకార శాస్త్రమునేగాదు అన్ని శాస్త్రములందు గూడ స్వతంత్రించి గ్రంథాలు తెన్నులు త్రొక్కినాడు. భట్టుజి దీక్షితులు రచించిన మనోరమయను వ్యాకృతి గ్రంథమునకు "మనోరమ ప్రమర్దన" అను ఖండన గ్రంథము చేసినాడు. అప్పయ్య దీక్షితులుగారి "చిత్ర మీమాంస"మను అలంకార గ్రంథమునకు "చిత్ర మీమాంస ఖండనము" చేసినాడు.

కేవల శాస్త్ర రచనమేగాక మనోహరమైన కావ్యములను గూడ చెప్పినాడు. ఇతని కవిత్వము మిక్కిలి రసవంతమై విరాజిల్లుచుండును. భామినీ విలాసము, జగదాభరణము, ఆసఫ విలాసము, కరుణాలహరి, గంగాలహరి, సుధాలహరి, లక్ష్మీలహరి, ప్రణయభరణము, మొదలైన గ్రంథములను రచించి వంద్యుడై వెలసినాడు.

ఈ విద్యానాథ జగన్నాథులేగాక అలంకార శాస్త్రాభివృద్ధికి తోడ్పడిన తెలుఁగువారు యింకా అనేకులు ఉన్నారు. కొందరుస్వతంత్రముగ అలంకార గ్రంథములను రచించి, కొందరు సుప్రసిద్ధలంకార గ్రంథములకు వ్యాఖ్యానములుచేసి వాఙ్మయ సేవ చేసిరి.

అచ్యుతరాయ లనునాతడు సాహిత్యసారమును, అలంకార గ్రంథమును, అందు వ్యాఖ్యానమైన సరసామోదమును కూడ రచించినాడు. ఇతడు శాలివాహన శకము 1753 నాటివాడు.

సింగరాచార్యుని పుత్రుడగు అనంతరాయుడు కూడ తెలుఁగు నాటివాడే! ఇతని గ్రంథమునకు కవి సమ్మేళన కల్లోలమని వ్యవహృతి. ఇతడు కూడ 14 వ శతాబ్దివాడే!

అలంకార శాస్త్రములందు ముఖ్యమైన సాహిత్య రత్నాకర గ్రంథమును రచించిన ధర్మసూరికూడ ఆంధ్రుడే! విశ్వనాథకవియను మరియొక ఆంధ్ర కవి కూడ సంస్కృతమున కొన్నికృతులను రచించెను. ఇతడు సాహిత్య సుధాసింధువను అలంకార గ్రంథమును "మృగాంత లేఖ" యను నాటకమును వ్రాసెను.

తెలుఁగు నాట జన్మించిన లక్ష్మీధరుడు అలంకార ముక్తావళి, రసమంజరి అను గ్రంథములను వ్రాసెను. ఈలక్ష్మీధర కవియే "సద్ధాపాచంద్రిక" యను ప్రాకృత వ్యాకృతిని అనర్ఘరాఘవ ప్రసన్న రాఘవములకు వ్యాఖ్యానములను రచించెను. వీరేగాక మరికొందరు ఆంధ్రులయిన యాలంకారికులు గలరు. వామనసూత్ర వృత్తికి "కామధేను" వ్యాఖ్యానమును, వృత్తిపర్తిక వ్యాఖ్యానమును రచించిన తిప్ప భూపాలుడును "నందరాజయశోభూషణము"ను రచించిన నరసింహకవియు, అలంకారేందు శేఖరమును వ్రాసిన వేంకటనగసింహకవియు, రసనిరూపణ కారుడైన నరహరి సూరియు, నాట్యశాస్త్ర సంబంధమైన గ్రంథమును వ్రాసిన శాతకర్ణియు వీరిలో ముఖ్యులు.

రెడ్డిరాజుల కాలములో ఆంధ్రులచే గీర్వాణ వాఙ్మయము యెక్కువగా పోషింపబడినది. అప్పుడు రచింపబడినవాటిలో ముఖ్యమైన కావ్యములు రసవంతరములై వ్యాఖ్యానములు కూలంకషములై మనోహరములుగ సుబోధములుగ నున్నవి.

రెడ్డిరాజులలో సంస్కృత భాషను పోషించుట కారంభించినవాడు అసవేమారెడ్డి భూపాలుడు. ఈతడు సంస్కృతాంధ్ర భాషలయందు చక్కని పాండిత్యము కలిగి పండితులను పోషించినాడు.

అనవేమారెడ్డి తదనంతరం రాజ్యమునకు వచ్చినవాడు కుమారగిరిరెడ్డి. ఇతడు రసికేంద్రుడు, నిత్య శృంగారప్రియుడే గాక కవిగూడనైయుండెను. సంస్కృతములోని వాసంత రాజీవమునను నాట్యశాస్త్ర గ్రంథమును రచించిన దీతడే!

కుమారగిరిరెడ్డికి బావమరదియగు నాటయ వేమన సంస్కృతమున కొన్ని కృతులను చేసెను.

కుమారరెడ్డి తదుపరి పెదకోమటి వేమారెడ్డి ముఖ్యుడు. ఈతడు ప్రాకృత సంస్కృతాంధ్ర భాషలయందు గ్రంథ రచన గావించి "సర్వజ్ఞ చక్రవర్తి" యనియు "వీరనారాయణుడనియు" బిరుదులందు శాశ్వతమైన కీర్తి గడించెను ఈతడొనర్చిన గీర్వాణ భాషా సేవ అపారమైనది. సంస్కృత శృంగార కావ్య లక్ష్మీ పట్టభద్రుడైన అమరుకునకు చక్కని విపులమైన వ్యాఖ్య రచించెను. అమరుక శతకము, మేఘసందేశము, ఋతు సంహారము యివన్నియు యొకే తెగకు చెందినవి. ఉత్తమ రసవత్తరమైన కావ్యములని పేరు గాంచినవి. ఇట్టి రసవత్తర శృంగార కావ్యమైన అమరుకమునకు శృంగార దీపికయను వ్యాఖ్యానమును రచించినాడు. ఎన్ని వ్యాఖ్యలున్నను శృంగార దీపికకే ప్రచార మెక్కువ గానున్నది. ప్రాకృత భాషలో రచింపబడిన శృంగార ప్రబంధమైన శాలివాహన సప్తశతిలోని నూరు ముఖ్యగాథలకు వ్యాఖ్యజేసినాడు. ఈ కవి యొక్క మూడవ కృతి సాహిత్య చింతామణియను అలంకార గ్రంథము.

కాదంబరి నాటక కర్తయగు నరసింహ కవిగూడ రెడ్ల కాలములోనివాడే యని తెలియుచున్నది. ఈ కవి యన్నయగు విశ్వనాథ కవియు ఈతడును గంగాధర కవిపుత్రులు. ఈ విశ్వనాథ కవి సౌగంధికాపహరణమను నాటకమును రచించెను.

పెదకోమటి వేమ భూపాలుడు తాను స్వయముగ రచించుటయేగాక ఆ స్థాన కవీశ్వరులచే గూడ గ్రంథ రచన గావింపజేసి అపారమైన గీర్వాణ భాషాసేవ చేసెను. ఈతని ఆస్థాన కవీశ్వరులలో వామన భట్ట బాణులు సుప్రసిద్ధులు. హర్ష చరిత్ర, కాదంబరి కర్తయగు బాణుని తర్వాత గద్య కావ్యము వేదనియెడు కొరత తీర్పుటకు వేమ భూపాల చరితమును గద్య కావ్యమును రచించెను. ఇంతేగాక రఘునాథాభ్యుదయము, నీలాభ్యుదయము అను కావ్యములను, పార్వతీ పరిణయము శృంగార భూషణమను రూపక కావ్యమును, హంస సందేశమను ఖండ కావ్యమును, శబ్ద రత్నాకర శబ్ద చంద్రికానామక నిఘంటువుల్నియును రచియించి శాశ్వత కీర్తి నార్జించిన కవిరాజు యీ బాణుడు.

వేమ భూపాలుని మంత్రి సత్తెముడగు మామిడి సింగయ గూడ జ్యోతిష శాస్త్ర గ్రంథమైన సోమ సిద్ధాంతమునకు వ్యాఖ్య రచించినాడు.

ఈ వేమ భూపాలుని కాలమున విద్యా శాఖాధికారిగనున్న మన కవి సార్వభౌముడగు శ్రీ నాథుడు గూడ గీర్వాణ భాషామతల్లిని సేవించి తన కృత్యమును నెగవేర్చుకొనెను. ఈతడు తెనిగించిన శ్రీహర్ష నైషధమునకుగల వ్యాఖ్యలలో మూడు ప్రసిద్ధములుగ నున్నవి. ఆ మూడును తెలుఁగువారొనర్చినవే యనుచున్నవి. మొదటిది మల్లినాథసూరి రచించినది. రెండవ వ్యాఖ్యాత నరహరి. ఈతడు విద్యాధణ్యుల శిష్యుడని తెలియుచున్నది. మూడవ వ్యాఖ్యాత శ్రీనాథుడు.

వీరుగాక శ్రీనాథుని సమకాలికులగు కొందరు సంస్కృత కవులు తెలుఁగువారై యున్నారు. విశ్వేశ్వర కవి చంద్రుడు, బొమ్మకంటి అప్పయాచార్యుడు, నాదెండ్ల గోపన్న మంత్రి మొదలగు వారందరు సంస్కృత కవులే! తెలుఁగు కవులలో యొకడైన రావిపాటి త్రిపురాంతకుడను పేరుగల అప్పనార్యుడు సంస్కృతమున "ప్రేమాభిరామ"మను రూపక విశేషము వ్రాసినట్లు దానిని తెలిగించిన వల్లభరాయకవి చెప్పుచున్నాడు. ప్రఖ్యాత ద్విపద కవియగు గౌరన "లక్షణ దీపిక" యను సంస్కృతాలంకార గ్రంథమును వ్రాసెను.

కొండవీటిరెడ్డి ప్రభువులేగాక ఆనెగొంది విజయనగర రాజ్యలక్ష్మిని పరిపాలించిన తెలుఁగు రాయలుగూడ సంస్కృత వాఙ్మయమును యెక్కువగ ఆదరించి పోషించిరి. ఆంధ్ర భోజుడగు శ్రీ కృష్ణదేవరాయలు తెలుఁగునందేగాక సంస్కృత కన్నడములందు చక్కని గ్రంథముల రచించినట్లు తెలియుచున్నది. శ్రీకృష్ణదేవరాయలేగాక యాతని పూర్వీకులు గూడ సంస్కృత భాషనాదరించి పోషించిరి. విద్యానగర రాజ్యలక్ష్మిని స్థాపించిన బుక్కరాయలు గీర్వాణ భాషను పోషించుట కారంభించెను. ఈ రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్యస్వామియే వైదిక వాఙ్మయ ఘట్టమున ముఖ్య పాత్రధారియైన విద్యారణ్యుడు. ఈతడు వేద భాష్యమును రచించెను. అంతేగాక పరాశరమాధవీయమను వ్యాఖ్యానము, కాలమాధవీ శంకర విజయము, విద్యారణ్యము, 108ఉపనిషద్వ్యాఖ్యా సర్వధర్శన సంగ్రహము, మాధవ విధానము మొదలగునవి యీయన కృతులు

పూర్వపు ప్రభువులలో నొకడైన ప్రౌఢదేవరాయలు గీర్వాణ భాషను యెక్కువగ పోషించెను. ఇమ్మడి దేవరాయల కృతమని మహానాటకసుధాధీయను కావ్యమొకటి కలదు. ఇమ్మడి దేవరాయలు, ప్రౌఢ దేవరాయలు, ప్రతాపరాయలనియు నొకరికే పేరు. ఈతని యాస్థానమునందున్న వారిలో డిండిమ కవి సార్వభౌములు గొప్ప సంస్కృత కవులు. ఈ కవి సార్వభౌములు నలుగురుగా నున్నారు. మొదటివాడగు అరుణగిరినాథుడు, యోగానంద ప్రహసనకారుడు, రెండవ డిండిమ కవి పేరు రాజనాథదేశికుడు, సాంఖ్యాభ్యుదయము రచించెను. ఇతని కుమారుడగు అరుణగిరినాథుడు మూడవ డిండిమ కవి. వీరిచే వ్రాయబడిన పంచకావ్య వాక్యాలు-సత్యభామా పరిణయ వాక్య సుప్రసిద్ధ గ్రంథములు.

శ్రీకృష్ణదేవరాయలు తర్వాత సదాశివరాయలు ముఖ్యుడు. ఇతని కాలములోనే అనగా 1564 సం॥ ప్రాంతములో జీవించియున్న మహానుభావుడు అన్నం భట్టు. ఈ భట్టుకవి తర్కశాస్త్రమును రచించి తర్కసంగ్రహ ముఖోగ్రంథకర్తయని పేరు బడయుటయేగాక పాణినీయాధ్యాయ సూత్ర పాఠమునకు వ్యాఖ్య కూడ రచించి ధన్యుడయ్యెను.

ఇట్లు గీర్వాణ వాఙ్మయమందు తెలుఁగువారి కృషి యెంతయో చూడనగుచున్నది. ఇది యింతటితో ముగియలేదు. ఆధునిక యుగమునందు కూడ ఆంధ్రుల హస్తములనుండి గీర్వాణ కృతులు వెలువడుచునే యున్నవి. దీనినిబట్టి సంస్కృత వాఙ్మయములో ఆంధ్రుల పాత్ర ముఖ్యమైనదని చెప్పవచ్చును.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 19 మంగళ వారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 వార్త సంగీతము 1-15 బెంగారీబాయ్: ఖయాల్ శుద్ధ సారంగ్, 1-30 వార్తగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ.వా, 2-20 హైద్రాబాద్ బి వలె. 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె.వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సాహిత్యనంది, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు(ఉర్దూ) 7-50 సాలార్ జంగ్ లైబ్రరీమేగ్ ప్రసంగము (ఉర్దూ). 8-00 శ్రోతలు కోరిన పాటలు 8 30 బెంగారీ బాయ్: ఖయాల్ పూరియా, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 విజయవాడ వలె, 10-00 బెంగారీబాయ్: ఖయాల్ వాయకీ కానడా, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మి (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కె ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.12 మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వేణువు: నిలయ విద్వాంసుడు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 కె ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం ప్రసారవిశేషాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని, ఆదిభట్ల నారాయణదాసు కీర్తనలు 7-00 తె-వా, 7-15 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే) 1-00 పేరంటం, స్త్రీల కార్యక్రమం గౌరీశంకర బాపిరాజు గేయం, మహిళామణులు సంస్కృత వైదుష్యము ప్రసంగము బెల్లంకొండ కనకాంబ మనలో మాట. మంగళం 1-30 లలిత సంగీతం 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య నందిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 ఆంధ్ర దేశపు జానపద గేయాలు, శ్రామిక గేయాలు, 8-00 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 9-00 అం. వా, 9-15 స్వరజతులు: నిలయ విద్వాంసుడు, 9-30 రామనాథపురం శ్రీనివాస అయ్యంగార్ కీర్తనలు: ఆకాశవాణి వాద్యబృందము, 10-00 ఎమ్. ఎస్. బాల సుబ్రహ్మణ్య శర్మ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లేఖలు

సుల్తాన్ బజార్ లో రద్దీ

ఆర్యా,

సుల్తాన్ బజారులో సాయంత్రం జన సమ్మర్దము దినదినము అభివృద్ధి అగుచున్న కారణమున బస్సులు, టాక్సీలు, రిక్షాలు వెళ్ళుటదుష్కరముగానున్నది. సిటిబస్సులును ఈబజారులో నడుపుట వలన ప్రజలకు ఇబ్బందిగా నున్నది

ప్రతిదినము సాయంత్రం 4గం॥ నుండి 8గం॥ వరకు ఇప్పుడు అమలులోనున్న ఒక వైపు రహదారినికూడ రద్దుచేయవలసి యున్నది.

కోఠి నుండి ఇసామియాబజారు, కుతిబిగూడ బడీచౌడి. కాచిగూడ చౌరస్తాలమీదుగా నెం. 75, నెం 7బి. బస్సులనునడుపవచ్చును.

రెసిడెన్సిగోడను వాల్లు గలములు గాని వీలుఅయినంతలోవలకు పోనిచ్చి, ఒకవైపుదారిగానున్న కోఠినుండి ఇసామియాబజారువరకు ఉన్న రోడ్డును విస్తృతముచేసి రానుపోనుమార్గముగా మార్చుచేసినను, కాలిబాటగానున్న బాటను సరిచేయవలసియున్నది.

మునిసిపల్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు వెంటనే ఈమార్పులనుచేసి సుల్తాన్ బజార్ లో ప్రజలు సురక్షితముగా, సులభముగా నడుచుటకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

జి. వి. సుబ్బారావు

కన్వీనర్. ప్రాథమిక సర్వోదయ మండలి, హైద్రాబాదు.

యు. పి. గవర్నరుగా శ్రీ బూర్గుల?

కేరళకు శ్రీ వి. వి. గిరి

హైద్రాబాద్, ఏప్రిల్ 17

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గా నియమింపబడుదురని తెలియుచున్నది. కేరళకు ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి, గవర్నరుగా నియమింపబడగలరట. మే 15న శ్రీ వి. వి. గిరి కేరళ గవర్నర్ పదవిని స్వీకరింపగలరని కూడా తెలియుచున్నది. (పి. వి.)

కెమెరా రు. 5/- లు మాత్రమే



10 సం॥ గ్యారంటితో వైవిధ్యమైన ఆకర్షణీయమైన హోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-25 న. పై. అదనము.

గమనిక:- మా కాటలాగ్ సెంటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము మీకు నచ్చునియెడల, సొమ్ము గ్యారంటీగా వాపసుచేయబడును.

Indian Chamber of Science
Photo Goods Dealers
(G. P. H.)
Jullander- 3.

NB ELECTRICAL WORKS

నీలకంఠం బాలకిష్టయ్య

కోఠి, సుల్తాన్ బజార్

చేనేత చీరలు మరియు మిల్లు బట్టలకు ప్రఖ్యాత కేంద్రము. AA

నేటి రాత్రి నేటి రాత్రి

గొప్ప పౌరాణిక చిత్రమని అందరూ పొగడుచున్నారు.

విజయా పిక్చర్స్ వారి

మహాలక్ష్మి మహిమ

(తెలుగు)

తా: నిరూపరాయ్, మహేశ్ దేశాయ్, ఉల్హాస్, ఎస్. ఎన్. త్రిపాఠి.

సంగీత & దర్శకత్వం: యస్. యన్, త్రిపాఠి.

రాయల్ & చిత్రా

హైద్రాబాదు, సికింద్రాబాదు.

ఆటలు: 6-30, మరియు 9-30

రాయల్ యందు 15-4-60 నుండి 21-4-60 వరకు సా॥ 3-15 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన

పూర్వపు హైదరాబాద్ స్టేట్ గవర్నమెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డిపార్టుమెంటుల నుండి తగ్గించబడిన వారు లేక అతియాన్ అండ్ క్యాన్ గ్రాంట్సు హైదరాబాద్ (పూర్వపు హైదరాబాద్ పటాలముల ఉద్యోగులతో సహా) కార్యాలయములనుండి తగ్గించబడనున్న మూడవ నంబరు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఇంతవరకు స్థిరమైన లేక చాలకాలము కొనసాగగల జాబితాలో నియమింపబడకుండా ఉన్న అభ్యర్థుల నుండి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు సర్వీసెస్‌లో నియమింపబడుటకుగాను దరఖాస్తులు 17-5-1960 తేదీ వరకు నియమిత పారముమీద కోరబడుచున్నవి. తగ్గింపబడుటకు ముందు పూర్వపు హైదరాబాద్ స్టేట్ గవర్నమెంటులో వరుసగా ఒక సంవత్సరము పనిచేసి తదుపరి ఎస్టాబ్లిష్‌మెంటు తగ్గింపు ఉద్యమములో 1-1-1949 తేదీనగాని లేక అటుతరువాతగాని తీసివేయబడిన వ్యక్తులు తగ్గింపబడిన అభ్యర్థులుగా పరిగణింపబడుదురు.

వయస్సు:- తగ్గింపక పూర్వముచేసినసేవ మినహాయింపగా 1-7-1958 తేదీనాటికి అభ్యర్థుల వయస్సు గవర్నమెంటుచే నియమింపబడిన వయస్సు పరిమితికి 5 సం॥ కంటె ఎక్కువ ఉండకూడదు.

యోగ్యతలు:- ప్రతి పదవికి నియమింపబడిన యోగ్యతల పరతులు తగ్గింపబడిన అభ్యర్థి మొత్తము మీద 7 సంవత్సరములకు తక్కువ లేకుండా సేవ చేసియుండి అందులో కనీసము రెండు సంవత్సరముల పాటు సమానమైన పదవిలో పనిచేసి యుండిన రియాయతి యుండును.

దరఖాస్తు పెట్టిన తగ్గింపబడిన అభ్యర్థి 1959 సం॥ నవంబరు 25, 26 తేదీలలో జరిగిన లిఖిత పరీక్షకుగాని లేక 1959 సం॥ నవంబరు 5, 6, 7 తేదీలలో జరిగిన ఓరల్ టెస్టుకు గాని హాజరైనవారు మరియు ఎవరి దరఖాస్తులు ప్రకటనలో తెలిపిన నియమములను తృప్తి పరచ లేదన్న కారణమువల్ల త్రోసివేయబడినవో అట్టి అభ్యర్థులున్నూ దరఖాస్తులు పెట్టుకొన నవసరములేదు.

నియమిత దరఖాస్తు ఫారములు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మహాభూపాల్ మంజిల్ జాంబాగ్, హైదరాబాద్ వారి కార్యాలయమునుండి స్వయముగాగాని, లేక వ్రాత పూర్వకముగా కోరే యెడల 15 నయా పైసలు అంటించిన అభ్యర్థి అడ్రసుగల కవరును పంపిన పొందగలరు.

ఒక్కహాలులోనే వందదినాలు ప్రదర్శింపబడి కొత్తరికార్డు సృష్టించిన చిత్రం.

యావన్మంది అభినందిస్తున్న- ప్రజాభిమానం చూరగొన్న- సమకాలీన ఉత్తమ చిత్రం.

శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం

శుక్రవారం 27 వ సంయుక్త వారం నడుస్తున్నది.

సాగర్ - హైదరాబాదు

ఆటలు: 6-00, & 9-45 గం॥

కేవలం 3 రోజులు మాత్రమే.

(Trupix) టాప్ ఇండియా రిలీజ్.

భువనగిరిలో పట్టపగలు దొంగల బెడద

భువనగిరి, ఏప్రిల్ 17

భువనగిరి హనుమాను వార్డులో శ్రీ పల్లెపాటి సత్యయ్య గృహములో ఏప్రిల్ 13వ తేదీన పగలు సుమారు 2 గం॥ లకు దొంగలు ప్రవేశించి తలుపు గొళ్లెము తాళము ఇనుప డిచతో విరగగొట్టి ఇంటిలోని వెండిగొలుసు లీసికొని తక్కినవస్తువులకొరకు వెదకుచుండగ పెట్టెల చప్పుడుకాగానే ప్రక్కింటివారు చప్పుడువిని గోలచేశారు. కాపలాగానే శ్రీ కుమ్మరి వెంకయ్య గృహములో ప్రవేసించిన దొంగపారిపోవుచుండగా నలుగురుచేరి వెంబడించి పట్టుకొన్నారు. కుమ్మరి వెంకయ్యకూడా తనతో ఉన్నాడని దొంగచెప్పగా ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. దర్యాప్తు జరుగుచున్నది. (స్వ. వి.)

సహకార మార్కెటింగ్ సంస్థల అభివృద్ధి

1960- 61కై స్కీముల రూపొందింపు

హైదరాబాదు, ఏప్రిల్ 17

1960-61లో ఆంధ్రా-తెలంగాణము లందుసహకార మార్కెటింగ్ స్కీముల అమలుకయి రాష్ట్ర సహకార శాఖ ప్లాన్‌ను సిద్ధంచేసినది.

తెలంగాణాలో ఈ మధ్య నే మార్కెటింగ్ సహకార సంస్థలు ఏర్పరచబడినవి. ఈ ప్రాంతంలో వ్యవసాయానికయి అవసరమయిన ఉక్కు ఇనుము సామగ్రిని తాలూకా వ్యవసాయ సహకార సంఘాలు సరఫరా చేస్తున్నవి. తెలంగాణాలో ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాలు టాకాలపేర్ల ధనం 1957-58లో 0.70 లక్షలు 58. 59లో రు. 5 లక్షలు 1959- 60లో రు.7.40 లక్షలు.

ప్రస్తుతంగల 50 సహకారమార్కెటింగ్ సొసైటీలు టాకాలపేర్ల ధనాన్ని ఒక్కొక్క దానిలో రు. 5 వేల కొవ్వున పెంచాలని రెండు జిల్లా మార్కెటింగ్ సహకార సంఘాలకు గోదాముల నిర్మాణానికి రెండు రు. 50 వేల ఇవ్వాలని ఉద్దేశింపబడినది.

1960- 61లో తెలంగాణాలోని 15 ప్రాథమికసంఘాలకు గోదాముల నిర్మాణానికి ఆర్థిక సహాయం యివ్వబడగలదు. గోదాముల నిర్మాణానికి అయ్యేఖర్చులో 75 శాతం ఈఆర్థిక సహాయం ఉంటుంది. 17 చిన్నతరహా గోదాముల నిర్మాణానికిగూడా ఆర్థిక సహాయం యివ్వాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందచేయ బడినవి. ఇందుకుగాను 1960-61 లో రు 0.85 లక్షలు ప్రత్యేకించ బడినవి. రెండవ ప్రణాళికాంతం వరకు 80 సహకార మార్కెటింగ్ సొసైటీలు ఏర్పరచబడుతవి. 1959- 60వరకు శిక్షణ ఇవ్వబడినవ్యక్తులు 28 మంది వీరిలో నలుగురు సహకార సబ్ రిజిస్ట్రార్లుగా ప్రమోటు చేయబడినారు. 1960- 61 వరకు కనీసం 40 మంది అయినా శిక్షణపొందినవారు అవసరం 60- 61 లో తెలంగాణాలో సహకారమార్కెటింగ్ అభివృద్ధికి రు 20.79 లక్షలు అలాటు చేయబడినవి.

ఆంధ్రలో 110 ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాలున్నాయి. ఇవి రసాయనిక ఎరువులనే కాక ఉక్కు ఇనుమునుగూడ పంచుతవి. వీనిలో ఒక్కొక్కదానికి రు. 5 వేల కొవ్వున పేరుధనము సమకూర్చబడగలదు. ఆరు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలకు రు. 50వేలకొవ్వున గోదాముల నిర్మాణానికి ఇవ్వాలనే నిర్ణయం తీసుకొనబడినది. గోదాముల నిర్మాణానికి అయ్యేఖర్చులో 57 శాతం అప్పుగాను మిగతాది సబ్సిడిగాను ఇవ్వబడుతుంది. 24 ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీలకు గూడా రు. 25 వేల కొవ్వున గోదాముల నిర్మాణానికి సహాయం ఇవ్వబడుతుంది. గ్రామీణ గోదాముల నిర్మాణానికిగూడా ఒక్కొక్కదానికి రు. 10 వేలుఇవ్వబడుతుంది ఈ విధంగా 1960- 61 లో గోదాముల నిర్మాణానికి అలాటు చేయబడిన మొత్తం రు. 12 లక్షలు రు. 9 లక్షల ఖర్చులో ఆంధ్రలో 12 బ్రోనిసింగ్ యంత్రాలు నెలకొల్పబడుతవి. రు. 5 లక్షలతో రెండు రీజైయింగ్ యంత్రాల పొగాకు ఉత్పత్తిదారులకు గాను సమకూర్చబడవుతుంది. ఆంధ్రలో కోఆపరేటివ్ మార్కెటింగ్ స్కీముకు రు. 49.10 లక్షలు ఖర్చుకాగలదు.

సి'బాద్ హాకర్ల సత్యాగ్రహం

మోండావద్ద 20వ తేదీన

సికింద్రాబాదు, ఏప్రిల్ 17

సికింద్రాబాదు మోండా ప్రాంతంలో రాకపోకలకు అవరోధం లేకుండా సౌకర్యం కల్పించేందుకు పోలీసులు అక్కడి హాకర్లను తొలగిపోవలసిందిగా బలవంత పెడుతున్నందుకు నిరసనగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన రూపంలో సికింద్రాబాదులోని హాకర్లు 20వ తేదీ సాయంత్రం మోండావద్ద సత్యాగ్రహం జరుపుతారు.

హాకర్లు తమ కష్టనష్టాల్ని ప్రభుత్వానికి నివేదించుకున్నప్పటికీ పోలీసులు కేసులుపెట్టి కోర్టుకు ఎక్కిస్తున్నారట. రోజుకూ ఒకటో రెండో రూపాయలు సంపాదించుకొనే హాకర్లకు కోర్టులో వేసే జరిమానాలవల్ల దారిద్ర్యం ఇనుమడిస్తున్నదని తెలుపబడుతున్నది. తమకు వేరేచోటు చూపించే వరకూ ప్రాసిక్యూషన్లు జరుపరాదని వారు కోరుతున్నారు.

ఫుట్‌పాత్‌లమీద ఉండే హాకర్లుగాని, మోండాకు పోయే రోడ్లమీద ఉండే పండ్ల వ్యాపారపు హాకర్లుగాని యిలా ప్రాసిక్యూషన్ చేయబడడం లేదనీ కేవలం త్రోపుడు బండ్లుగల హాకర్లనే కోర్టుకు లాగుతున్నారనీ తెలుస్తున్నది.

జగిత్యాల గ్రైను మార్కెటు సమ్మె

5వ రోజున గూడ విజయవంతం

జగిత్యాల, ఏప్రిల్ 17

జగిత్యాల వ్యవసాయ మార్కెటు కమిటీ అధ్యక్షుని చర్యలపట్లఅసమ్మతి సూచకంగా అడితిదారులు, ఖరీదుదారులు నిరవధిక సమ్మెజరుపుతూన్న సంగతి పాఠకులకు తెలిసినదే. నేటికి సమ్మె ఆరంభమయి 5వరోజు,మార్కెటింగ్ సొసైటీ వారి అడితి. శ్రీ జవ్వాజి జగన్నాథం అనేవారి అడితి మాత్రం పనిచేస్తున్నవి వీరిద్దరే మార్కెటులో ఖరీదు చేయుచున్నందున రైతులకు రోజుకు 500 లేక 600 దాకా నష్టం వున్నట్లు వర్తకుల అంచనా.

ఇంతవరకు సమ్మెను విరమింపచేసేందుకు ఎట్లాంటిచర్యనూ అధికారులు గయికొనలేదు. పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

రాకపోకలు

ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఏప్రిల్ 16వతేది రాత్రి 7-40 గంటలకు బయలుదేరి శాదేవల్లి గూడెం వెళ్లారు. తరువాత జువ్వలపాలెం, ఎలుపాడు:జిన్నూరు, తణుకు, పదమరాజపురంలనికూడా సందర్శించి ఏప్రిల్ 21 వ తేది ఉదయం 6-35 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

పరిశ్రమలు, మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఏప్రిల్ 17వ తేదీ సాయంత్రం 8 గంటలకు బయలుదేరి విజయవాడ వెళ్లారు. తరువాత ఆయన ఏలూరు, నర్సాపూర్, ముదినేపల్లి (కృష్ణాజిల్లా) గుడివాడ, బాపట్ల, పెదపవుని, కావలి లనుకూడా సందర్శించి నెల్లూరు వెళ్ళి రెండురోజు లుంటారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఏప్రిల్ 17 వ తేది మధ్యాహ్నం 3-10 గంటలకు విమానంలో ఢిల్లీ నుంచి హైద్రాబాదుకు తిరిగివచ్చారు. దక్షిణ మండలి సమావేశంలో పాల్గొనేనిమిత్తంఆయన ఏప్రిల్ 15వ తేదీన అచ్చటికి వెళ్ళారు.

శ్రీరంగారెడ్డి తిరిగి ఏప్రిల్ 18 వ తేది రాత్రి 7 గంటలకు బయలుదేరి విజయవాడ వెడతారు. అచ్చటినుంచి నర్సాపూర్, నిడదవోలు, అప్పన్నపాలెం, పిఠాపురం (రేపల్లె తాలూకా)లకి వెడతారు. ఏప్రిల్ 22వ తేది ఉదయం 7-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

సంపన్నుల సలహాలపై కాంగ్రెసు పెద్దలచర్యలు

ఆరోపణలను రాష్ట్ర కాంగ్రెసు కమిటీ పరిశీలించగలదని

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 17

రాష్ట్రాహార మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావులు ఇటీవల ఇక్కడికి వచ్చిన సందర్భంగా నందిగామ తాలూకా, జగ్గయ్యపేట సబ్ తాలూకాల కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. స్థానిక కాంగ్రెసు కమిటీల కార్యకర్తల విన్నపములను అధికారులు, నాయకులు గుర్తించక, కేవలం పలుకుబడి కల్గిన సంపన్నుల సలహాలనుసరించి కాంగ్రెసు పెద్దలు, మంత్రులు, అధికారులు చర్యలు తీసికొనుచుండుట వలన అమాయక ప్రజలకు, నిజమైన కాంగ్రెసు కార్యకర్తలకేగాక సంస్థకే అన్యాయం జరుగుచున్న విషయము శ్రద్ధగాపరిశీలించి,తగుజాగ్రత్తాచర్యలు సకాలంలో తీసుకొనవలెనని కార్యకర్తలు తమ ఆందోళనను యీసమావేశములో వ్యక్తపరచినారు.

మంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి సమాధానం చెప్పుతూ, కార్యకర్తలు ప్రకటించిన పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ వుండివుండగల సంగతి ఆధిష్ఠాన వర్గం గుర్తించినదని, ఇటీవల జరిగిన పంచాయితీ సమితుల ఎన్నికలలో కొన్ని చోట్ల చెదురు మదురుగా సంభవించిన సంఘటనలుకూడా వారి దృష్టిలో వున్నదనీ, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ యీ విషయంలో పరిశీలన జరుపగలదని తాముకూడా ఆశించుచున్నామనీ, అంతవరకు కార్యకర్తలందరూ కాంగ్రెస్ సందేశములను గ్రామగ్రామమునకు అందజేసి అధికారాలోత్పత్తికి మరియు ప్రజల ఆర్థికాభివృద్ధి కొరకు, కుటీర పరిశ్రమాభివృద్ధి కొరకు కృషి సలుపవలసినదనీ కోరారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి. పెమ్మరాజు వెంకట్రావు కాంగ్రెసు కార్యకర్తలకు అనేక సలహాలు, నిర్మాణ కార్యక్రమములను సూచించారు. వర్గ, మత రహితమైన కాంగ్రెస్ సంస్థకు తలుపులు లేవనీ, ఎవరైనా స్వేచ్ఛగా సంస్థలో చేరే అవకాశం కలదనీ, ఆ పరిస్థితిలో విశాలమైన సంస్థయందు చేరేవారిలో కొందరు స్వార్థపరులు కూడా వుండియుండవచ్చుననీ, వారి చర్యలను కనిపెట్టి వారియెడల తగు చర్యలు తీసుకొనబడగలవనీ చెప్పారు. కార్యకర్తలందరు ప్రజలతో సాన్నిహిత్య మేర్పరచుకొని, రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయము చేకూర్చుటకు కృషి చేయవలసినదిగా ఆయన ప్రబోధించారు. తరువాత కృష్ణా మార్కెట్ కమిటీవారు మంత్రికి, పెద్దలకు విందు చేశారు. పట్టణ కాంగ్రెస్ వినతిపత్రం సమర్పించినదికూడా.

సుమారు ఒక పుష్కరమునకుపైగా జగ్గయ్యపేటలో హరిజనులు కొందరు పోరంబోకును ఆక్రమించి నిర్మించుకున్న ఇండ్ల స్థలములకు ఆ హరిజనులకు పట్టాలు మంజూరు చేయించు విషయంలో వివరములను పరిశీలించి త్వరితగతిని తగు చర్యలు తీసుకొనబడునట్లు చూడగలమనీ, పంచాయితీ విన్నవించిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయం ఆ శాఖామాత్యులకు అందజేస్తానని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వినతిపత్రానికి సమాధానమిస్తూఅన్నారు. (ప్ర. వి.)

ప్రభుత్వ ట్రైనింగుస్కూలు

వార్షికోత్సవములు

ఒంగోలు, ఏప్రిల్ 17

గవర్నమెంటు బేసిక్ ట్రైనింగు స్కూలు 69 వ వార్షికోత్సవము, పాఠశాల ఆవరణలో శ్రీ యం. నాగభూషణరావు (డిస్ట్రిక్టు కోర్టు, మునసబు) అధ్యక్షతన జరిగెను. శ్రీ జి. యస్. అభిషేకం సదస్యులకు స్వాగతము చెప్పిరి. శ్రీ జి. రామకృష్ణయ్య (ప్రధానోపాధ్యాయులు) తమవార్షిక నివేదికను సమర్పించుచూ యీ సంవత్సరము, యీ పాఠశాల బేసిక్ విధానములోకి మార్చబడినదనియు, యీ పాఠశాలలో యీ బేసిక్ విధానము విజయవంతముగా అమలు జరిపిరనియూ అనిరి. తదుపరి సారస్వత సంఘం కార్యదర్శి శ్రీ జి.వి. సుబ్బయ్య తమ నివేదికను చదివిరి. సాహిత్యాలంకార, ఉభయ భాషా ప్రవీణ శ్రీ భారతుల మార్కండేయ శర్మ (తెనుగు పండితులు, సి. యస్. శర్మా, కళాశాల) తెలుగు సాహిత్యము అను విషయముపై తమ అమూల్య ఉపన్యాస మొసగించిరి.

అధ్యక్షత వహించిన శ్రీ యం. నాగభూషణరావు మాట్లాడుచూ భారత దేశములో, మన జాతి గాయకుడు శ్రీ మహాత్మాగాంధి ప్రవేశపెట్టిన యీ నూతన బేసిక్ విద్యా విధానమువల్ల ప్రజలు తమ హృదయ పూర్వక సహకార మొసంగవలెనని, దీనిని అమలు జరుపుటకు తగు కృషి చేయవలయునని రి.

వరంగల్ జిల్లా పరిషత్తు కార్యాలయం

ప్రకటన

వరంగల్ జిల్లాలో జిల్లా పరిషత్తు, పంచాయత్ సమితి బ్లాకుల ఆధ్వర్యంలో యీ దిగువ పదవులకుగాను దరఖాస్తులు 30-4-1960 వరకు ఆహ్వానింపబడుతున్నవి. దరఖాస్తు దారులు ఒక్కపదవికి ఒక్క దరఖాస్తు చొప్పున పంపాలి. అర్హత గలిగిన అభ్యర్థులు పిలిచినప్పుడు సంతఖర్చులపైన వరంగల్ జిల్లా పరిషత్తు కార్యాలయంలో సిలక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరుకావాలి.

పదవి.	గ్రేడు	ఉన్నఖాళీల సంఖ్య	1-7-60 నాటికిఅభ్యర్థి వయస్సు.	కావలసిన అర్హతలు.
1	2	3	4	5
1. లోయర్ డివిజన్ క్లర్కులు	50-120	4	18-30లోపున ఉండాలి.	యూనివర్సిటీ కోర్సులకు అర్హతగలిగి హెచ్. ఎస్. సి. ప్యాసై ఉండాలి లేదా దానికి సమానమైన యోగ్యత.
2. జూనియర్ అకౌంటెంట్-కం-స్టోర్ కీపర్	50-120	3	డిటో	డిటో
3. క్లర్క్-కం-టైపిస్టు	50-120	1	డిటో	పై అర్హతలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన టైప్ రైటింగ్ డిప్లొమా.
4. రెండో గ్రేడ్ అకౌంటెంట్.	50-75 (తెలంగాణా)	1	డిటో	యూనివర్సిటీ కోర్సులకు అర్హతగల హెచ్. ఎస్. సి. ప్యాసై ఉండాలి లేదా దానికి సమాన యోగ్యత.
5. విలేజ్ లెవెల్ వర్కర్స్.	50-120	24	డిటో	డిటో
6. గ్రామసేవికలు (మహిళలు మాత్రమే).	50-120	7	18-35	యూనివర్సిటీ కోర్సులకు అర్హతగల హెచ్.ఎస్.సి.లేదా దానికిసరైనవిద్య ప్యాసై ఉండాలి. ఈయోగ్యత గల వారు లభించని పక్షాన మూడోఫారం ప్యాసై గుర్తింపబడిన ఏ సంస్థలోగాని శిక్షణ పొందిన అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలింపబడుతాయి.
7. రూరల్ మెడికల్ ఆఫీసర్.	రు. 900 నిర్ణీత వార్షిక వేతనం రు. 750 నిర్ణీత వార్షిక వేతనం	22	18-30	మెడికల్ గ్రాడ్యుయేట్లు లేదా-మోడరన్ లేదా ఇండియన్ మెడిసిన్ లో లైసెన్సియేట్ లేదా ఎ మరియు బి తరగతుల మెడికల్ ప్రాక్టీషనర్లు.
8. మెటర్నిటీ అసిస్టెంట్లు.	రు. 480 నిర్ణీత వార్షిక వేతనం	22	డిటో	ప్రభుత్వం పరిగణించిన శిక్షిత మంత్రసానులు.
9. టీచర్లు.	90-200	3	డిటో	బి. ఏ; బి. ఎడ్; లేదా బి. ఎస్సి. బి. ఎడ్ లేదా గ్రాడ్యుయేట్లు.
10. టీచర్లు (పురుషులు. స్త్రీలు).	45-120	9	డిటో	సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పొందిన వారు.
11. ఫిజికల్ డైరెక్టర్లు	90-200	1	డిటో	బి. ఏ. డి. పి. ఇ.
12. ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లు.	45-120	1	డిటో	మెట్రిక్ మరియు పి. టి. ఐ.
13. హిందీ టీచర్లు (మహిళలు మాత్రమే).	45-120	1	డిటో	మెట్రిక్ మరియు హిందీ భూషణ్.
14. టీచర్లు.	30- 60	1	డిటో	హెచ్. ఎస్. సి. డ్రాయింగ్ తెలిసిన వారికి ప్రాధాన్యం.
15. మాన్యుయల్ ట్రేనింగ్ ఇన్‌స్ట్రక్టర్లు.	45-120	1	డిటో	మెట్రిక్ అండ్ మాన్యుయల్ ట్రేనింగ్ లో డిప్లొమా.
16. ఫ్యూన్-కం-డ్రయివర్.	26- 40	1	డిటో	డ్రయివింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

ఎన్నుకోబడిన అభ్యర్థులు ఎప్పుడవసరమైతే అప్పుడు నిర్ణీత శిక్షణను పొందాలి.

దరఖాస్తులు తెల్లకాగితంపై సొంత దస్తూరితో యీ దిగువ వివరాలు తెలుపుతూ పంపాలి:-

1. దరఖాస్తుదారు పూర్తి పేరు (బ్లాక్ అక్షరాల్లో)
2. తండ్రి పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. జనన స్థలం, తేది.
6. విద్యా యోగ్యతలు.
7. గత 5 సంవత్సరాల్లో ఏడాదికన్న ఎక్కువ కాలం నివసించిన ప్రదేశపు చిరునామాలు.
8. ఏదైనా ఉద్యోగాలుచేసి ఉన్నట్లయితే పూర్వ ఉద్యోగపు వివరాలు.
9. ఫీజు మినహాయింపు వర్తిస్తే పేర్కొనాలి.

(కులాన్ని గురించి తాసిల్దార్ లేదా సోషల్ సర్వీసు ఆఫీసర్ ఇచ్చిన అసలుసర్టిఫికెట్ జతపరచండి)

"...వరకికి సెలక్షన్‌కై దరఖాస్తు" అని కవరుమీద పేర్కొని యీ దిగువ సంతకం చేసిన వారికి దరఖాస్తులు పంపాలి. గెజిటెడ్ ఆఫీసర్లు సంతకంచేసిన టెస్టిమోనియల్స్ ప్రతులు మాత్రమే జతపరచాలి.

వరంగల్ జిల్లాలోని దరఖాస్తుదారులు దరఖాస్తు పెట్టుకొనే ప్రతి వదవికి రు. 5 చొప్పున జిల్లా పరిషత్తు నిధికై స్టేట్ బ్యాంకులోనో ప్రభుత్వ ట్రెజరీలోనో యీదిగువ పద్దులక్రింద రుసుముచెల్లించాలి-

"ఎస్ 2 డిపాజిట్లు అండ్ అడ్వాన్సులు (వడ్డీలేని డిపాజిట్లు) 3) ఇతర డిపాజిట్ల అకౌంట్లు-లోకల్ ఫండ్స్ డిపాజిట్లు- ఎ. జిల్లాఫండ్‌లు (1) (బి) జిల్లాపరిషత్ ఫండ్స్".

వరంగల్ జిల్లాకాక ఇతరజిల్లాలనుండిగల దరఖాస్తుదారులు హనుమకొండలోని పోస్టాఫీసులో వరంగల్ జిల్లా పరిషత్ సెక్రటరీకి చెల్లించేట్లుగల ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా రుసుం పంపాలి. చలాన్‌గాని,ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌గాని దరఖాస్తుతో పంపాలి.

రుసుము మనియార్డర్ ద్వారాలేదా తపాలాబిళ్ళల రూపంలో, మరోవిధంగా పంపితే తీసుకోబడదు. పెడ్యూల్డు కులాలు, పెడ్యూల్డుట్రయిబులు, వెనుకబడిన తరగతులవారు రుసుముచెల్లించ నక్కరలేదు.

దరఖాస్తులపై ఎట్టి పైరవీలు అనుమతింపబడవు.

హనుమకొండ

14 ఏప్రిల్ 1960

సెక్రటరీ
జిల్లా పరిషత్, వరంగల్

శ్రీ శృంగారపు సీతారామయ్య (మునిసిపల్ కౌన్సిలరు) గెలుపొందిన వారికి బహుమతులను పంచిరి.

శ్రీ జి. శ్రీరామమూర్తి (ప్రధానోపాధ్యాయులు, మైనంపాడు ట్రైనింగు స్కూలు) కళా, చేతిపనుల ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము జరిపిరి.

పలురకములైన విశేష కార్యక్రమముల అనంతరము శ్రీ మంచికలపాటి బాలాజీ సింగు వందన సమర్పణతో సభ ముగిసినది.

కోతకాలపు పండుగ

ఒంగోలులో క్రైస్తవులకు అతి ముఖ్యమైన కోతకాలపు పండుగ అమెరికన్ బాప్టిస్టు, మిషను వారి ఆవరణలో మూడు రోజులపాటు జరుపబడెను. శ్రీ టి. పురుషోత్తం, యీ పండుగకు ప్రారంభోత్సవము గావించిరి. ఈ సందర్భములో పలురకములైన ఆటల పోటీలు, నాటిక ప్రదర్శనములు జరుపబడెను. విద్యాలయములకు, పూజా మందిరములకు అగు ఖర్చులకు చందా రూపేణ వసూలు చేయబడెను. శ్రీ వరదా నారాయణరావు బహుమతులను పంచిరి.

తలితండ్రుల వత్సవము

తలిదండ్రుల ప్రత్యేక వత్సవము గవర్నమెంటు బేసిక్ ట్రైనింగు స్కూలులో జరుపబడెను శ్రీ యస్. పార్థసారథి అధ్యక్షత వహించిరి. శ్రీ యస్. జి. సుందరము బాలల కార్యక్రమములను గురించి ఉపన్యసించిరి. శ్రీ యస్. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేసిరి.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదబోర్డులోకాని, హైద్రాబాదు ఇండియన్ మెడిసన్‌బోర్డులోకాని, సెంట్రల్ బోర్డుఆఫ్ ఇండియన్ మెడిసన్ మద్రాస్‌లో కాని, రిజిస్టరైన ఆయుర్వేద వైద్యులనుండి, ఆరు మాసములకుగాను జరుగబోయే "రిఫ్రెషర్" కోర్సులో చేరుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుఫారము మరియు నియమావళిని కోరు అభ్యర్థులు 50 నయాపైసలు పడేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాలో XXVII-మెడికల్-మిసలేనియస్ రిసీటు రిజిస్టరైన ఆయుర్వేద వైద్యులు రిఫ్రెషర్ కోర్సులో చేరుటకు ఫీజు-అను పేర్కొనుచింద చెల్లించి 25 నయాపైసల తపాలా బిళ్ళ అంటించిన తమ స్వంత చిరునామాకల కవరును జతపరచి, ప్రిన్సిపాల్, గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి చార్‌మినార్ హైద్రాబాదు(ఆ. ప.) 2 కు పంపవలయును.

దరఖాస్తుఫారములు 28-4-1960 తేదీన కాని అంతకు ముందుకాని పై చిరునామాకు చేరునట్లు పంపుకొనవలయును.

(సి.తె. దివాకరన్)
ప్రిన్సిపాల్
గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి
హైద్రాబాద్-(ఎ.పి)

భారత దేశం క్రింద లేడు అనేకమంది రాజ్యాధిపతులకు, ప్రధానమంత్రులకు. మంత్రులకు, నాయకులకు ప్రజలకు స్వాగతంయిచ్చింది. గత సంవత్సరపు కొన్నిప్రధాన ఘట్టాలను పైచిత్రాలు తెల్పుతున్నాయి. పైవరుసలో ఎడమవైపు- యుగోస్లావియా అధ్యక్షుడు జోసిఫ్ బ్రోజ్ టిటో మధురై దేవాలయాన్ని సందర్శిస్తున్నారు. కుడివైపు:- అధ్యక్షుడు జకెన్ హుసేన్ గాంధిమహాత్ముని సమాధిపై పుష్పాంజలి సమర్పిస్తున్న దృశ్యం. మధ్యవరుసలో:- ఎడమవైపు: కాశ్మీరు విక్రయశాలలో ఎథియోపియా యువరాజు,యువరాణి కుడివైపు:- పాలం విమానాశ్రయంలో పాకిస్థాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ [illegible] జరుగువరకు:- అణుశక్తి కమిషను అధ్యక్షులు డా॥ హెచ్. పి. పాల్. భాభాఎడం [illegible] కలిగేటి విధానాన్ని వివరిస్తున్న దృశ్యం. కుడివైపున రియా [illegible]

Edited Printed and Publised by N.Narothma Reddy M. A. forthe Golkonda Publications Ltd at the Gokonda PrintingPress Hyderabad[A.P]